నవభూమి
www.navabhoomi.in
5 | విజయవాడ
శుక్రవారం
29 । ఆగస్టు । 2025

# ఘనంగా ఏలూరు బిషప్ డాక్టర్ రెవరెండ్ పొలిమేర జన్మదిన వేడుకలు

**దెందులూరు ఆగస్టు 28 నవభూమి :** రోమన్ కతోలిక పీఠం ఏలూరు క్రైస్తవ పీఠాధిపతి మహా ఘనత వహించిన బిషప్ డాక్టర్.జయరావు పొలిమేర 60వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ఏలూరులోని అమలోద్భవి కథీడ్రల్ దేవాలయంలో జరుగుతున్న ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని బిషప్ జయరావు పొలిమేర కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆర్.సి.యం సంస్థల ద్వారా బిషప్ జయరావు పొలిమేర ఆధ్వర్యంలో లక్షలాది మంది పేద బడుగు బలహీన వర్గాల కోసం జరుగుతున్న సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని, రాబోయే రోజుల్లో కూడా పేద ప్రజల విద్య, వైద్య, సంక్షేమం సహా విపత్కర పరిస్థితిలో ప్రజలకు అండగా ఉంటూ సేవా సహాయ కార్యక్రమాలలో బిషప్ జయరావు పోలిమేర ఆధ్వర్యంలో వారి సేవా సంస్థలు మరింతగా ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని ఆశిస్తున్నట్లు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఈ సందర్భంగా దైవ సేవకునిగా, పోప్ గారి దూత గా, పేద ప్రజల అండగా నిలుస్తూ, ఉన్నత విద్యా వంతునిగా, న్యాయశాస్త్రం పుణికి పుచ్చుకున్న వ్యక్తిగా, గొప్ప అడ్మినిస్ట్రేటర్ గా, అంబేద్కర్ ఆశయ సాధకునిగా, బడుగు బలహీన వర్గాలకు అండగా, నీతిగా నిజాయితీగా, మొక్క వోని ధైర్యంతో ముందడుగు వేస్తూ, సమాజంలో శాంతి ప్రేమను పంచుతూ – పెంచుతూ ఏలూరు పీఠానికి కాపరిగా సేవలు అందిస్తున్న బిషప్ జయరావు పొలిమేర గారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్ పి బాల, ఫాదర్ జి మోజెస్, పలువురు ఫాదర్లు క్రైస్తవులు సంఘస్తులు ఉన్నారు



## శృంగవరపాడు వినాయక చవితి ఉత్సవంలో కొల్లేరు సంక్షేమ సేవా సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి



**దెందులూరు ఆగస్టు 28 నవభూమి :** అతివృష్టి అనావృష్టి కలగకుండా రైతులు, మత్స్యకారులు, కొల్లేరు ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆనందంగా ఉండేలా చూడు తండ్రి అని విఘ్నాలు తొలగించే వినాయకుని పైడిచింతపాడు గ్రామానికి చెందిన దెందులూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు కొల్లేరు సంక్షేమ సేవా సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి కోరుకున్నారు. కైకలూరు మండలం శృంగవరపాడు గ్రామంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఈరోజు ఏర్పాటు చేసిన వినాయక చవితి పండుగ పూజా కార్యక్రమానికి శృంగవరపాడు గ్రామ పెద్దలు మరియు శ్రీ వరసిద్ధి వినాయక కమిటీ వారి ఆహ్వానం మేరకు ఈ యొక్క పండుగ వేడుకలల్లో కొల్లేరు సంక్షేమ సేవాసమితి చైర్పర్సన్ వంగర ఉమాదేవి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఉమాదేవి ముంగర ను ఘనంగా సన్మానించారు.

## బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

### స్వామివారిని దర్శించుకున్న మండల టిడిపి అధ్యక్షుడు మిల్లు బాబు





**దెందులూరు ఆగస్టు 28 నవభూమి :** ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా ఆ గణనాథుడు మన సమస్యలన్నీ పరిష్కరిస్తారని దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, టిడిపి నాయకులు ఏనుగు శీను (కేబుల్), బజారు గణేషు అన్నారు. గురువారం వినాయక చవితి సందర్భంగా గోపన్న పాలెం గ్రామంలోని పిఈటి కాలేజీ ఎదురుగా రోడ్డులో గోపన్నపాలెం బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో 8వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా బాల్ గణేష్ యూత్ కన్వీనర్లు మెరుగు యశ్వంత్, కర్రీ శ్రీరామ్, యువనేత బొర్రా చందు, యువకుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ ఉత్సవాల సందర్భంగా కర్రీ నాగ శేషు కుమార్ శ్రీమతి హిమగంగా దంపతులు పీట్లపై కూర్చుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోక విజయ రాఘవ, చల్లా కార్తికేయ, చల్లా ఆదిత్య, పెరవలి నిఖిల్, సింగలూరి రామకృష్ణ ఏనుగు రామాంజనేయులు కొండేటి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## సేనతో సేనాని వాల్‌పోస్టర్ల విడుదల చేసిన ఘంటసాల వెంకటలక్ష్మి

**దెందులూరు ఆగస్టు 28 నవభూమి:** జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలతో 28 నుండి 30 వరకు విశాఖపట్నం లో జరిగే జనసేన పార్టీ సేనతో సేనాని అనే కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది 28వ తారీకు రాష్ట్ర నాయుకులతో పవన్ కళ్యాణ్ గారు సమావేశం 29వ తారీకు పార్లమెంట్ వారిగా సమావేశం, 30వ తారీకు భారీ బహిరంగ సభ ఏర్పాటు చెయ్యడం అయ్యింది ఈ కార్యక్రమనికి దెందులూరు నియోజకవర్గం నుండి వేలాదిగా తరలి వెళ్తున్నాం అని దెందులూరు నియోజకవర్గం ఇంచార్జి, ఆంధ్రప్రదేశ్ వడ్డీ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ డా. ఘంటసాల వెంకటలక్ష్మి అన్నారు ఈ సభలో పార్టీ బలోపేతం కోసం , పార్టీ కార్యకర్తలు గురుంచి వీరామహిళగురుంచి పార్టీ దిశ, దశ నిర్ధరించడానికి ఈ వేదిక ఉండబోతుంది, కొద్ది నెలల క్రితం ఆవిర్భావ సభా పండుగ వాతావరణం లో జరిగింది ఇంతకమించి రేపు జరగబోయే సేనతో సేనాని ఉండబోతుంది అని వెంకటలక్ష్మి అన్నారు.ఈ కార్యక్రమం లో జాలిపూడి సోసైటీ బ్యాంకు చైర్మన్ మొటేపల్లి పవన్ కుమార్, జిల్లా సహాయక కార్యదర్శి కలపాల ప్రేమ్ కుమార్, దెందులూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి తాతపూడి చందు, విజయరాయి జనసేన నాయుకులు మెడిచర్ల కృష్ణ, జనసేన నాయుకులు సత్యయ్నారాయణ, చందు, గున్నం బాలు,, కోలా రమణ పాల్గొన్నారు



# విద్యుత్ అమరవీరులకు జోహార్లు.సిపిఎం

**మాదుగుల ఆగస్టు 29 నవభూమి:** మండల కేంద్రం మాదుగుల లో స్థానిక బస్టాండ్ ఆవరణలో గురువారం విద్యుత్ అమర వీరుల వర్ధంతి పురస్కరించు కొని నాడు బషీర్ బాగ్ కాల్పుల్లో మృతి చెందిన అమర వీరులకు నివాళులర్పించారు. పోరాట స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని, 2000 సంవత్సరంలో ఆగస్టు 28 న బషీర్ బాగ్ లో జరిగిన విద్యుత్ ఉద్యమ పోరాటంలో అమరులైన కామ్రేడ్ బాలస్వామి రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి , కె.భవాని పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్తు చార్జీలు తగ్గించాలని నాడు అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్న తరుణంలో ప్రభుత్వం పోలీసులతో కాల్పులు జరపడంతో ముగ్గురు నేల కొరిగారని గుర్తు చేశారు పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉప సంహరించుకోవాలని అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టి అనేక నిర్బంధాలను మోపినప్పటికి ఆనాడు అనేక పోరాటాలు చేసిన చరిత్ర వామపక్ష పార్టీలకు ఉందన్నారు. అప్పటి నుంచి దాదాపుగా 15 ఏళ్లు విద్యుత్ చార్జీలు పెంచ లేదన్నారు. నేడు అదే రీతిలో కేంద్ర ప్రభుత్వం కూటమి ప్రభుత్వం విద్యుత్తు సంస్కరణలపై అనుసరిస్తున్న మొండి వైఖరిని విడనాడి ప్రజలపై విద్యుత్తు భారాలు మరింత పెరిగాయి.పేదలు సామాన్యులు చిన్న మధ్య తరగతి వ్యాపారులు , పరిశ్రమల వారు ఈ బారాలకు గురికాక తప్పలేదు.రైతులకు మేలు జరిగే విధంగా చట్టాలు తేవాలని మళ్ళీ ఈరోజు ఆధాని స్మార్ట్ మీటర్లు విద్యుత్ చార్జీలు ట్రూ అప్ చార్జీలు తగ్గించాలని ఈ స్మార్ట్ మీటర్లకు ఆదాని వ్యతిరేకంగా పోరాటం చేసినప్పుడే ఈ అమరవీరులకు సరైన నివాళులని నరసింహమూర్తి అన్నారు.ఈ కార్యక్రమంలో సుందర్ రాజు , కే చిన్న ,కే నాగరాజు, షేక్ జిలాని , సాగాని పోతురాజు , గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## పమిడిపాడులో అభివృద్ధి పనులకు

# శంకుస్థాపన చేసిన మంత్రులు







**పమిడిపాడు, ఆగస్టు (నవభూమి):** సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ముందుకు వెళ్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 1.10 లక్షల మందికి స్పౌజ్ పింఛన్లు ఇటీవల మంజూరు చేశామని వివరించారు. "తల్లికి వందనం" పథకంలో భాగంగా తల్లుల ఖాతాల్లో రూ.10 వేలు జమ చేశామని గుర్తు చేశారు. మంగళవారం నాడు గృహనిర్మాణ, ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి కొరిశపాడు మండలం పమిడిపాడు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. పమిడిపాడు గ్రామంలో రూ.70 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, సైడు డ్రైన్లు, రూ.34.68 లక్షలతో చేపట్టిన ఇంటింటికీ తాగునీటి పథకం, దాతల సహకారంతో నిర్మించిన బస్ షెల్టర్ ను మంత్రులు మంత్రులు గొట్టిపాటి రవి, కొలుసు పార్థసారథి ప్రారంభించారు. అదనంగా, రూ.30 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించనున్న సామాజిక భవనానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించి, ప్రజల హర్షధ్వానాల మధ్య శిలాఫలకాలు ఆవిష్కరించారు.ఈ క్రమంలో మాట్లాడిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లను పునరుద్ధరించిందని పేర్కొన్నారు. మేదరమెట్ల నుంచి పమిడిపాడుకు రెండు లైన్ల రోడ్లను త్వరలో మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లినట్లు తెలిపారు. పమిడిపాడుతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. తాను తొలిసారి రాజకీయ వేదిక ఎక్కింది పమిడిపాడులోనే అని గుర్తు చేశారు. ఈ గ్రామ ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తున్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం నేను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ, ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# దివ్యాంగుల పింఛన్లపై వైసీపీ అసత్య ప్రచారాలు

- మంత్రి లోకేష్ హామీ ప్రకారమే మెగాడిఎస్సీతో పోస్టుల భర్తీ
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- రూ. 33 వేల కోట్లతో 65 లక్షల మందికి పింఛన్లు

**అద్దంకి, ఆగస్టు 28 (నవభూమి):** దివ్యాంగులకు ఇచ్చే పింఛన్ల విషయంలో వైసీపీ నేతలు అసత్యాలు చెబుతూ విష ప్రచారం చేస్తున్నారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అద్దంకి నియోజకవర్గంలో గురువారం నాడు మంత్రి గొట్టిపాటి వివిధ ప్రాంతాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. నిర్మాణం పూర్తి చేసుకున్న రోడ్లను ప్రారంభించారు. ముందుగా జార్లపాలెం చెరువుకొమ్ముపాలెం తారురోడ్డును రూ. కోటి వ్యయంతో నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు, అలాగే అద్దంకి కొణికి రోడ్డు నుంచి దాసుల కాలనీ వరకు రూ.30 లక్షల సీసీ రోడ్డును ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. అనంతరం 35 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... గత 15 నెలల్లో అభివృద్ధి అంటే ఏంటో కూటమి ప్రభుత్వం చూపించిందని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అమలు చేయకుండా వదిలేశారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తోందన్నారు. దివ్యాంగుల పింఛన్ల విషయంలో అసలైన లబ్ధిదారులకు నష్టం కలిగేలా వైసీపీ నేతలు అసత్యాలతో విష ప్రచారం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. పింఛన్లపై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో అర్హులైన దివ్యాంగులు ఎవరికీ పింఛన్లు ఆగలేదని, ఎవరినీ తొలగించలేదని స్పష్టం చేశారు. పింఛన్ల పెంపు విషయంలో రూ.2 వేల నుంచి రూ.3 వేల పెంచడానికి జగన్ కు 5 ఏళ్లు పట్టిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఒక్క సంతకంతోనే రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్ పెంచారని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి రూ.33 వేల కోట్లతో పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఇంత పెద్ద సంఖ్యలో పింఛన్లను పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మనదేని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇప్పటికే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం, స్త్రీ శక్తి వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి పేదలకు ఐదు రూపాయిలకే పౌష్టిక ఆహారం అందిస్తున్నామన్నారు. మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ ద్వారా పోస్టులను భర్తీ చేస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









## కనకదుర్గమ్మ ఆలయావరణలో వినాయక చవితి ఉత్సవాలు



**దెందులూరు ఆగస్టు 28 నవభూమి:** గోపన్న పాలెం గ్రామపంచాయతీ సమీపంలోని కనకదుర్గమ్మ ఆలయ సమీపంలో వినాయక చవితి ఉత్సవాలను తోట రామకృష్ణ తోట అచ్చారావు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కిలారి వెంకటేశ్వరరావు శివ సామ్రాజ్యం పీట్లపై కూర్చుని వినాయకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోట సాయి మణికంఠ కొండేటి హనుమంతు బొర్రా చందు, అప్పక జయ కృష్ణ, గ్రామ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వినాయక సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**పర్చూరు, ఆగస్టు (నవభూమి):** ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు క్యాంప్ కార్యాలయంలో మంగళవారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్టించి, సంప్రదాయ పద్ధతిలో తొలి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయ ప్రతినిధి కొమ్మినేని వెంకట్ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తి వాతావరణంలో మంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమం సాగింది.ఈ సందర్భంగా "వినాయక చవితి పండుగ ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక శాంతిని, ఐక్యతను కలిగించే పర్వదినం. ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని, పర్చూరు నియోజకవర్గం అభివృద్ధి దిశగా శుభమంగళాలు సాగేలా గణనాథుడు ఆశీర్వదించాలని ప్రత్యేకపూజలు చేశారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద భక్తులు కుటుంబ సమేతంగా హాజరై పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రద్ధగా ఏర్పాట్లు చేసిన సిబ్బంది వినాయక నైవేద్యాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కామేపల్లి హరిబాబు, అర్చకులు శంకర్ శాస్త్రి, సిబ్బంది సతీష్ ,సంపత్,అశోక్, మహేష్,నాగబాబు, ఫణి, అనిల్,సాయి,మణి, సుభాన్ని,మధు తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి ప్రైవేట్ ఆసుపత్రులపై పర్యవేక్షణ ఎక్కడ?:హెబేలు



**అద్దంకి, ఆగస్టు 28 (నవభూమి):** అద్దంకి నియోజకవర్గంలోని ప్రైవేట్ ఆసుపత్రులపై అధికారుల పర్యవేక్షణ లోపించిందని జై భీమ్ రావు భారత్ పార్టీ సమన్వయకర్త హెబేలు గురువారం విమర్శించారు. ఆసుపత్రుల్లో టెస్టులకు సంబంధించిన ధరల పట్టిక ఎక్కడా ప్రదర్శించకపోవడంతో యాజమాన్యాలు ప్రజల నుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు.డాక్టర్ల అర్హతలను నోటీసు బోర్డులపై ఉంచాలని నిబంధన ఉన్నప్పటికీ, అవి అమలులో లేవని హెబేలు పేర్కొన్నారు. ఫిర్యాదులు వచ్చినా అధికారులు కేవలం నామమాత్ర తనిఖీలు చేసి లంచాలు తీసుకొని వెళ్ళిపోతున్నారని తీవ్రంగా విమర్శించారు.అంతేకాక ఆసుపత్రుల్లో ఉన్న మెడికల్ వేస్ట్‌ను సుదూర ప్రాంతాలకు తరలించి సురక్షితంగా నిర్వాహణ చేయాలని నిబంధన ఉన్నప్పటికీ, వాటిని మున్సిపల్ చెత్తతో కలిపి తగలబెడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ కారణంగా విషపూరిత గాలి ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకొని ప్రజలను రక్షించాలంటూ హెబేలు డిమాండ్ చేశారు.

## గత 15 ఏళ్ల నుంచి వినాయక చవితి వేడుకలు నిర్వహిస్తున్నాం

### నాదేళ్ల శారద ఆధ్వర్యంలో వైభవంగా వినాయక చవితి వేడుకలు

**నెల్లూరు,ఆగస్టు 28,నవభూమి)::** నెల్లూరు నగరంలోని అరవింద నగర్ ప్రాంతంలో గత 15 సంవత్సరాల నుంచి వినాయక వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నామని.. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా తాత్కాలిక వినాయక విగ్రహం ఏర్పాటు చేసి.. ప్రత్యేక పూజలు నిర్వహించి.. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసినట్లు నాదేళ్ల శారద తెలియజేశారు.నెల్లూరు నగరంలోని అరవింద నగర్ సెంటర్లో మొదటి రోజు వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి.. అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.రెండవ రోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,మూడవరోజు వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని.. ఈ వినాయక చవితి వేడుకల్లో వందలాదిమంది భక్తులు పాల్గొని.. వినాయక చవితి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ బషీరా, హరీష్,శ్రీదేవి,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.





# పింఛన్లు తొలగించాలని చూడడం అన్యాయం

**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 28:** కుటుంబ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అందజేస్తున్న అనేకమంది వికలాంగుల పింఛన్లను వివిధ కారణాలతో తొలగించాలని చూడడం అన్యాయమని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజేషన్ కార్యదర్శి పులిమి రమేష్ రెడ్డి, ఏ ఎస్ పేట మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు.ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,మేకపాటి.విక్రమ్ రెడ్డి ఆదేశాల ప్రకారం ఏఎస్ పేట,మండలంలో తొలగించిన 103 వికలాంగుల పింఛన్లను తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏ.ఎస్.పేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసన్న కుమారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విధానంతో పేద బడుగు బలహీన వర్గాల్లో ఉన్న వికలాంగులు పెన్షన్ల తొలగింపుతో అయోమయంలో పడ్డారని తెలిపారు. పనులు చేసుకోలేక వృద్ధాప్యంలో ఉన్న వారు పెన్షన్ తొలగిస్తే వారికి పూట గడిచే పరిస్థితి లేదన్నారు.పై కార్యక్రమంలో నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పులిమి.వెంకట రమేష్ రెడ్డి, తో పాటు సీనియర్ మైనారిటీ నాయకులు పఠాన్.ఖాదర్ భాష,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్.రియాజ్ అహమద్,మాజీ ఎంపీటీసీ సభ్యులు పఠాన్.ముజీర్ ఖాన్,మైనారిటీ నాయకులు షేక్.మోదీనా సాహెబ్,షేక్.మహమ్మద్ ఖాసిం,మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ వింగ్ అధ్యక్షుడు షేక్.జకీర్ భాషా,మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన శాఖ అధ్యక్షుడు కేతుబోయిన.రమేష్,మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ షేక్.హుమయూన్,కో కన్వీనర్ వేలమూరి.హరికృష్ణ రెడ్డి,సోషల్ మీడియా యాక్టివిస్ట్ షేక్.జమీల్ భాష పాల్గొన్నారు.

# ఏలూరు పీఠాధిపతి బిషప్ జై రావుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు



**దెందులూరు ఆగస్టు 28 నవభూమి** : ఆర్.సి.యం. పీఠం , ఏలూరు డయాసిస్ బిషప్ మోస్ట్ రెవరెండ్ డాక్టర్ పొలిమేర జయరావు పుట్టినరోజు వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఏలూరులోని బిషప్ హౌస్ కి పలువురు ప్రముఖులు చేరుకుని బిషప్ జయ రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చాలు,పూలమాలలతో సత్కరించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. బిషప్ జయరావు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని , మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. బిషప్ ను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో గౌరీపట్నం అన్నదాన ట్రస్ట్ కాంట్రాక్టర్ కల్లె నాగేశ్వరరావు, ప్రోక్యురేటర్ ఫాదర్ రాజు పాటుగా పలువురు ఫాదర్లు,పలువురు ప్రముఖులు ఉన్నారు.

# గణనాథుల ఆశీస్సులందుకున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**నెల్లూరు,ఆగస్టు 28,(నవభూమి)::**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరు నగర పరిధిలో వివిధ ప్రాంతాలలోని వినాయక మండపాలను సందర్శించి గణనాథుల ఆశీస్సులందుకున్నారు.ముందుగా బెజవాడ గోపాల్‌రెడ్డి సెంటర్‌లో ఉన్న లంబోదర గణేష్ మండపాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి లంబోదర గణేష్ మండప నిర్వాహకులు నూకరాజు మదన్ కుమార్ రెడ్డి మరియు దాట్ల చక్రవర్ధన్ రెడ్డి ఘనస్వాగతం పలికారు.విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసి స్వామీ వారి ఆశీస్సులు అందుకున్నారు. హరనాథపురంలోని 4వ వీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని దర్శించుకున్న ఆమె ఆకుతోటలోని అంబేడ్కర్ గ్రంధాలయం సమీపంలో జరుగుతున్న వినాయక మండపాన్ని సందర్శించారు.సింహపురి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శివాజీ సెంటర్లో నిర్వహించే వినాయక మండప సందర్శనకు విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ఆర్టీసీ రీజనల్ ఛైర్మెన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి,బిజెపి రాష్ట్ర నాయకులు సురేంద్ర రెడ్డి,జిల్లా బిజెపి అధ్యక్షులు వంశీరెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు.సుందర స్వరూపుడైన గణనాథుడ్ని దర్శించుకున్న అనంతరం తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. చిన్న బజార్ సెంటర్లో రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలలో పాల్గొన్న అనంతరం నెల్లూరు నగరం టౌన్ హాల్ సమీపంలో ఉన్న వినాయకస్వామి వారి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.ఈ కార్యక్రమాలలో డిప్యూటి మేయర్ రూప్ కుమార్ యాదవ్,తెలుగుదేశం నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి,కేతంరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి,జనసేన నాయకులు గుడిహరి కుమార్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా వినాయక చవితి వేడుకలు



**నెల్లూరు,ఆగస్టు 28, (నవభూమి)::** వినాయక చవితి పండుగ సందర్భంగా విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ,బివినగర్ మిత్రమండలి ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని బీవినగర్ సెంటర్లో తాత్కాలిక వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి.. ప్రత్యేక పూజలు నిర్వహించి.. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ,బీవినగర్ మిత్రమండలి సభ్యులు మాట్లాడుతూ గత 32 సంవత్సరాల నుంచి నెల్లూరు నగరంలోని బివి నగర్ సెంటర్లో వినాయక చవితి వేడుకలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా విష్ణు రూప గణనాథుడుని ఏర్పాటు చేశారు.ఆ గణనాథుడుని చూసేందుకు.. భక్తులు తండోపతండాలుగా వచ్చి.. గణనాథుడి ఆశీస్సులను అందుకుంటున్నారన్నారు.ఈ వినాయక చవితి వేడుకలు ఐదు రోజుల పాటు వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటిరోజు తాత్కాలిక వినాయక విగ్రహ ప్రతిష్ట, రెండవ రోజు ఉట్టి మహోత్సవం,మూడవరోజు స్వామి వారి లడ్డు వేలంపాటతోపాటు సంస్కృతిక కార్యక్రమాలు, నాలుగో రోజు అన్నదానం కార్యక్రమం,ఐదవ రోజు మేల తాళాలతో, బాణాసంచా కాలుస్తూ.. ప్రత్యేక విద్యుత్ దీప అలంకరణతో వైభవంగా వినాయకుని నిమజ్జనం జరుగుతుందని.. ఈ కార్యక్రమాలలో వందలాదిమంది భక్తులు పాల్గొని... వినాయక చవితి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ,బీవినగర్ మిత్రమండలి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం టిడిపి జిల్లా

# అధ్యక్ష పదవికి పోటీలో పలువురు

- టిడిపి అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బయోడేటా అందించిన టిడిపి నేతలు
- బీసీల విషయానికొస్తే దేవల్ల మురళి, తలారి ఆదినారాయణ.. మైనార్టీ అయితే సాలార్ భాష
- ఆశావాహుల సంఖ్య అధికమే మరి అధ్యక్ష పదవి ఎవరికి వరిస్తుందో?



**అనంతపురం ఆగస్టు 28 నవభూమి బ్యూరో:** తెలుగుదేశం పార్టీ రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాలో కొత్త అధ్యక్ష పదవులను ప్రధాన కార్యదర్శి పదవులను జిల్లా మహిళ అధ్యక్ష పదవులను నియమించడానికి తెలుగుదేశం పార్టీ కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాలలో నూతన అధ్యక్ష పదవులను నియమించడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధమైంది. అందులో భాగంగా 2024 సంవత్సరంలో ఎన్నికలు ముగిసిన అనంతరం కొత్త అధ్యక్షులను నియమించింది. తెలుగుదేశం పార్టీలో ఉన్న అధ్యక్షులకు చైర్మన్ పదవులు ఇవ్వడంతో అధ్యక్ష పదవులు ఖాళీ అయ్యాయి. ఈ నేపథ్యంలో అనంతపురం టిడిపి జిల్లా అధ్యక్షులుగా ఉన్న వెంకట శివుడు యాదవకు రాష్ట్ర కార్మిక సంక్షేమ చైర్మన్గా నియమించడంతో. అధ్యక్ష పదవి ఖాళీ అయింది. దీంతో టిడిపి రాష్ట్ర అధిష్టానం జిల్లా అధ్యక్ష పదవిని నియమించడానికి ప్రయత్నాలు సాగిస్తోంది. ఇటీవల అనంతపురం ఉమ్మడి జిల్లాలో తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. అనంతపురం నగరంలోని ఎం వై ఆర్ ఫంక్షన్ హాలులో టిడిపి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్థికశాఖామంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, శాప్ చైర్మన్ రవి నాయుడు, తోపాటు ఎమ్మెల్యేలు ఎంపీ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు నియామకం కోసం త్రిసభ్య కమిటీ సభ్యులు జిల్లాలోని పార్టీ ప్రముఖులతో నాయకులు కార్యకర్తలతో అభిప్రాయాలను సేకరించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో త్రిసభ్య కమిటీ సభ్యులు అధ్యక్షా పదవి నియామకం పట్ల అధినేత దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం అందుతోంది. త్వరలో నూతన అధ్యక్షున్ని నియమించడానికి టిడిపి అధిష్టానం ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్ష పదవి కోసం రేస్ లో ఉన్నారు.ఓసి సామాజిక వర్గానికి విషయానికొస్తే ఎద్దులపల్లి సుబ్రహ్మణ్యం, బుగ్గయ్య చౌదరి, ఆలం నరసా నాయుడు, జే ఎల్ మురళీధర్, గాజుల ఆదెన్న, పస పుల శ్రీరామ రెడ్డి,రామలింగారెడ్డి, కళ్యాణ్ దుర్గం మారుతి చౌదరి లు ఉండగా,బీసీల విషయానికొస్తే దేవల్ల మురళి, తలారి ఆదినారాయణ మైనార్టీ అయితే సాలార్ భాష ఉన్నారు.అనంతపురం జిల్లా కేంద్రంలో ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్లో ఇటీవల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, శాప్ చైర్మన్ రవి నాయుడు లు హాజరయ్యారు. త్రిసభ్య కమిటీ సభ్యులుగా మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, శా ప్ చైర్మన్ రవి నాయుడు లుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా కు చెందిన ఎమ్మెల్యేలు, ప్రభుత్వ విప్, ఎంపీ హాజరయ్యారు. త్రిసభ్య కమిటీ సభ్యులు పార్టీ ప్రముఖులు పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలతో ఇతర ప్రజా ప్రతినిధులతో అభిప్రాయ సేకరణలు చేశారు.

త్రిసభ్య కమిటీ సభ్యులు సేకరించిన అభిప్రాయాలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి జిల్లా అధ్యక్ష పదవిని నియమించడానికి సన్నాహాలు సిద్ధం చేస్తున్నారు. టిడిపి అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో టిడిపి జిల్లా అధ్యక్ష పదవులను అనౌన్స్ చేయనున్నట్లు తెలుస్తోంది. అనంతపురం నగరంలో నివాసం ఉంటున్న ఎద్దులపల్లి సుబ్రహ్మణ్యం అలియాస్ గడ్డం సుబ్రహ్మణ్యం 1982 సంవత్సరం నుంచి తెలుగుదేశం పార్టీలో ఉంటూ గత 43 సంవత్సరాల నుంచి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో ఒక పోరాట యోధుడిగా పార్టీకి వీర విధేయుడుగా ఉంటూ ప్రతిపక్షం అధికారపక్షం అనే తేడా లేకుండా నిరంతరం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఇటీవల 2024 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో అనంతపురం అర్బన్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలని అనుకున్నప్పటికీ కొన్ని ఈక్వేషన్స్ వల్ల ఎమ్మెల్యే టికెట్ దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్‌కు ఇవ్వడం జరిగింది. అనంతపురం జిల్లాలో పలు నియోజకవర్గాల్లో ఆయన పర్యటిస్తూ గత సార్వత్రిక ఎన్నికల్లో కూడా పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తీవ్రంగా కృషి చేసినట్లు తెలుస్తోంది.

గడ్డం సుబ్రహ్మణ్యం టిడిపి జిల్లా అధ్యక్ష పదవి కోసం అధిష్టానం వద్ద బయోడేటా ను ఇచ్చినట్లు సమాచారం అందుతోంది. అలాగే టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న బుగ్గయ్య చౌదరి తనకు టిడిపి అధ్యక్ష పదవి ఇవ్వాలని అధిష్టానం వద్దా కోరినట్లు తెలుస్తోంది. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరస నాయుడు గత 43 సంవత్సరాల నుంచి టిడిపి పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్నారు. గతంలో మార్కెట్ యార్డ్ చైర్మన్గా టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా పని చేశారు. ప్రస్తుతం టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేస్తున్నారు. అయితే తనకు అధ్యక్ష పదవి కావాలని అడగలేదని తాను ఆ పదవికి సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. అలాగే టౌన్ బ్యాంకుఅధ్యక్షులు జేఎల్ మురళీధర్ టిడిపి అధ్యక్ష పదవి నీ ఆశించినట్లు తెలుస్తోంది. 2014 నుంచి తెలుగుదేశం పార్టీలో పలు పదవులలో కొనసాగుతున్నారు.

టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా టౌన్ బ్యాంక్ అధ్యక్షులుగా రెండో మారు టౌన్ బ్యాంక్ అధ్యక్షులుగా పనిచేస్తూ రాష్ట్ర కార్యదర్శిగా కూడా ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఆయన కూడా జిల్లా అధ్యక్ష పదవి కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. బుక్కరాయసముద్రం మండలం సిద్ధరాంపురం గ్రామానికి చెందిన టిడిపి నేత ప సు పుల హనుమంత రెడ్డి సోదరుడు పసుపుల శ్రీరామ రెడ్డి జిల్లా టిడిపి అధ్యక్ష పదవి కోసం బయోడేటా అధిష్టానం వద్దా బయోడేటా సమర్పించారు.పసుపుల శ్రీరామ్ రెడ్డి, హనుమంతరెడ్డి ల కుటుంబం గత 25 సంవత్సరాల నుంచి టిడిపి పార్టీలో కొనసాగుతూ వస్తున్నారు. ప్రస్తుతం హనుమంత్ రెడ్డి టిడిపి జిల్లా ఉపాధ్యక్షులుగా ఉన్నారు. పార్టీ కోసం సిన్సియర్గా వారి కుటుంబం పనిచేస్తోంది. అలాగే మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి కూడా టిడిపి అధ్యక్ష పదవిని ఆశిస్తున్నారు. కళ్యాణ్ దుర్గం నియోజవర్గానికి చెందిన మారుతి చౌదరి టిడిపి అధ్యక్ష పదవిని ఆశించిన వారిలో ఉన్నారు. అనంతపురం నగరానికి చెందిన లాయర్ ఆదన్న అలియాస్ గాజుల ఆదన్న టిడిపి జిల్లా అధ్యక్ష పదవికి వినతి పత్రాన్ని త్రిసభ్య కమిటీ సభ్యులకు అందజేశారు. బీసీల విషయానికొస్తే మాజీ వడ్డెర్ల ఫెడరేషన్ చైర్మన్ దేవల్ల మురళి, రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ టిడిపి జిల్లా అధ్యక్ష పదవి కోసం రిప్రజెంటేషన్ లు అందించారు.

మైనార్టీల విషయానికొస్తే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గతంలో టిడిపి జిల్లా అధ్యక్షులుగా పనిచేసిన సాలార్ భాష కూడా టిడిపి జిల్లా అధ్యక్ష పదవి కావాలని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. వినతి పత్రాన్ని కూడా త్రిసభ్య కమిటీ సభ్యులకు అందజేశారు ఇంకా టిడిపి జిల్లా అధ్యక్ష పదవి కోసం చాలామంది రేసులో ఉన్నారు మరి టిడిపి జిల్లాఅధ్యక్ష పదవి ఎవరికి దక్కుతుందో చూడాలంటే మరి రెండు రోజులు ఆగాల్సిందే.

## నెల్లూరు జిల్లా రాజకీయాల్లో

# మచ్చలేని నాయకుడు'పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి'

- కావ్య కృష్ణారెడ్డి పద్ధతి మార్చుకొని..హుందాగా రాజకీయాలు చేస్తే బాగుంటుంది
- వైఎస్ఆర్సిపి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ సిద్దిక్




**నెల్లూరు,ఆగస్టు 28,(నవభూమి)::**నెల్లూరు జిల్లా రాజకీయాల్లో మచ్చలేని నాయకుడు మా నేత పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అని.. అటువంటి మా నాయకుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిపై కించపరిచే విధంగా మాట్లాడడం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి తగదని వైఎస్ఆర్సిపి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ సిద్దిక్ మండిపడ్డారు. వైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ సిద్దిక్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ నిన్నటి రోజున పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిపై కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణా రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు ఆగ్రహాన్ని తెప్పించేయన్నారు. కావ్య కృష్ణారెడ్డి ఒక ప్రజాప్రతినిధి అయి ఉండి.. పదిమందికి మార్గదర్శిగా ఉన్న పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిపై అవహేళనగా మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు.రెడ్ క్రాస్ ద్వారా కరోనా సమయంలో.. ప్రజలకు ఎంతో విలువైన సేవలు అందించిన వ్యక్తి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అని కొనియాడారు.ఆయన కంటే పెద్ద రౌడీ లేదని మీసం తిప్పిన కావ్య కృష్ణారెడ్డి ఎమ్మెల్యేనో,రౌడీనో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు.కావ్య కృష్ణారెడ్డి పెద్ద రౌడీలా కావలిలోకి అడుగుపెట్టండి తేల్చుకుందాం.. అంటూ ప్రగల్బాలు పలికారని,కావ్య కృష్ణారెడ్డికి ఒకటే చెబుతున్నాము.. మిమ్మల్ని ఎదుర్కొనేందుకు వైసిపి నేతలు అవసరం లేదని.. వందమంది వైసిపి మంది కార్యకర్తలు సరిపోతారన్నారు.కావ్య కృష్ణారెడ్డి ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని.. హుందాగా రాజకీయాలు చేస్తే బాగుంటుందన్నారు.లేదంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కావ్య కృష్ణారెడ్డికి బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ఇప్పటికే కావలి ప్రజలు కావ్య కృష్ణారెడ్డిని ఛీకుడుతున్నారని.. ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే.. ప్రజలే తరిమి కొడతారని హెచ్చరించారు. బెల్లంకొండ వాణి మాట్లాడుతూ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిపై.. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలు.. ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు.కావ్య కృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా ప్రజలకు చేయాల్సిన.. వాగ్దానాలు నెరవేర్చి.. అప్పుడు మాట్లాడాలన్నారు.అలా కాకుండా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిపై చౌకబారు మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అని చెప్పుకుంటూ.. తెలుగుదేశం పార్టీ గూండా రాజకీయాలు,దాడులు, అత్యాచారాలకు పాల్పడుతుందని ఆరోపించారు.కావలి నియోజకవర్గ ఎవరబ్బా జాగీరో కాదని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గుర్తు పెట్టుకోవాలన్నారు.మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కావ్య కృష్ణారెడ్డికి గట్టిగా బుద్ధి చెబుతుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులు అస్లాం,ఆవుల నాగేంద్ర,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# దొడ్ల వెంకటరత్నం మృతికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సంతాపం



**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 28 :**ఉదయగిరి నియోజకవర్గం పరిధిలోని కలిగిరి మండలం పాపన ముసలిపాలెం గ్రామంలో దొడ్ల వెంకటరత్నం అనారోగ్యంతో మృతి చెందగా ఆయన పార్థివ దేహానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి తెలియజేశారు.వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అధైర్య పడద్దని అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కలిగిరి మండల నాయకులు ఉన్నారు.

# ఏఎస్ పేటలో భక్తి శ్రద్ధలతో సందల్ మాలి ఉత్సవం

### గట్టి పోలీస్ బందోబస్తు

### వర్షంతో ఇబ్బందులు పడ్డ భక్తులు



**ఆత్మకూరు ఆగస్టు 28:** ఏఎస్పేటలో కలిసి ఉన్న శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి గంధ ఉత్సవాలలో భాగంగా వారి సతీమణి హబీబా ఖాతూన్ అమ్మవారి సమాధికి గంధం పట్టించే ఉత్సవం సందల్ మాలి మంగళవారం అర్ధరాత్రి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రముఖ యాత్ర స్థలంగా విరాజిల్లుతున్న ఏఎస్ పేటలో వెలసి ఉన్న శ్రీ హజరత్ సయ్యద్ కాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి ఉత్సవాలు రాభీవుల్ అవ్వల్ నెలలో నిర్వహించడం ప్రతి ఏడాది సాంప్రదాయం. వార్షిక ఉత్సవాలలో భాగంగా అమ్మవారి ఉత్సవం జరిగే ముందుగా అమ్మవారి సమాధిని శుద్ధి చేయడం ఆనవాయితీ. సాంప్రదాయం ప్రకారం గత రాత్రి సమాధికి గంధం పూసే కార్యక్రమం నిర్వహించారు. దర్గా ప్రధాన పూజారి సజ్జదా నషీన్ షా గులాం నక్ష బంద్ హాఫీజ్ పాషా ఆధ్వర్యంలో దర్గా ఎగ్జిక్యూటివ్ అధికారి మహమ్మద్ హుస్సేన్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఏడాదికి ఒకసారి మహిళా భక్తులను దర్గా లోపలికి వెళ్ళనిచ్చే ఈ ఉత్సవంలో పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు తరలివచ్చారు. రాత్రి గంధం పూసే కార్యక్రమం ప్రారంభం అయిన సందర్భంగా వర్షం కురిసింది. దాంతో భక్తులు క్యూ లైన్ లలో వర్షంలోనే తడుస్తూ గంధం పూసేందుకు బార్లు తీరారు. వర్షం వల్ల ఇబ్బందులకు గురయ్యారు. మంగళవారం రాత్రి వరకు వర్షం లేకపోవడంతో భారీగా క్యూ లైన్‌లో జనం చేరారు. అయితే ఉన్నట్టుండి అకస్మాత్తుగా వర్షం కురిసింది. దాంతో భక్తులకు తడవకుండా ఎలాంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయలేకపోయారు. ఆత్మకూర్ డిఎస్పికే వేణుగోపాల్ పర్యవేక్షణలో సంఘం సీఐ వేమారెడ్డి ఏఎస్పేట ఎస్సై సైదులు డివిజన్లోని పలు మండలాల ఎస్ఐలు సిబ్బంది ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

# ఆత్మకూరులో ఘనంగా వినాయక చవితి పండుగ

### పోటాపోటీగా విగ్రహాలు ఏర్పాటు

### గట్టి పోలీసు బందోబస్తు

**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 28:**ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలో వినాయక చవితి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముఖ్యంగా ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో వాడ వాడల లో ప్రత్యేకంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు పెద్దపెద్ద వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. రాత్రి నుంచి ఉన్నట్టుండి వర్షం కురిసిన విగ్రహాలు తడవకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో బిఎస్ఆర్ ట్రస్ట్ నిర్వాహకులు, బొమ్మిరెడ్డి తారక్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 12 అడుగుల విగ్రహం ఏర్పాటు చేశారు. కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆర్యవైశ్య సంఘం ఏర్పాటు చేసిన ప్రత్యేక వినాయక విగ్రహం వద్ద ఆర్యవైశ్యుల పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. సివిల్ సప్లైస్ డిటి వెంకట శేషయ్య వారి వీధిలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. 14వ వార్డులో కౌన్సిలర్ పొడమేకల పెంచలయ్య దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని కౌన్సిలర్లు పలుచోట్ల ఏర్పాటు చేసిన ప్రత్యేక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.





నవభూమి
www.navabhoomi.in
7 విజయవాడ
శుక్రవారం
29 | ఆగస్టు | 2025

# హౌసింగ్ బోర్డుకాలనీ అభయ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా వినాయక చవితి



**నెల్లూరు,ఆగస్టు 28,(నవభూమి)::**వినాయక ఉత్సవ కమిటీ,జడ్పీ కాలనీ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఆగస్టు 27,28,29 తేదీలలో మూడు రోజులపాటు వినాయక చవితి వేడుకలను వైభవంగా నిర్వహించారు.నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో మొదటిరోజు వినాయక విగ్రహం ఏర్పాటు చేసి.. ప్రత్యేక పూజలు నిర్వహించి.. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీ అభయ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్డు, హౌసింగ్ బోర్డు కాలనీలో వినాయక చవితి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ఆగస్టు 27,28,29 వ తేదీలలో మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. మొదటిరోజు వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి.. ప్రత్యేక పూజ నిర్వహించి.. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రెండవ రోజు అన్నదానం కార్యక్రమం,ఉట్టి మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.మూడవ రోజు ఉదయం కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని.. సాయంత్రం ప్రత్యేక వాహనంలో వినాయకుని స్వామిని ఏర్పాటు చేసి.. ప్రత్యేకంగా పూల అలంకరణ చేసి.. మేల తాళాలతో బాణా సంచాల కాలుస్తూ.. అత్యంత వైభవంగా ఊరేగింపు అనంతరం నిమర్జనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. వినాయకుని స్వామి నిమర్జనం కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని.. వినాయకుని స్వామికి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ వినాయక చవితి వేడుకల్లో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ అభయ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ ఆధ్వర్యంలో వైభవంగా గణేష్ పండుగ పూజలు



**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 28:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఉన్న 14వ వార్డులో కౌన్సిలర్ పొడమేకల పెంచలయ్య, దంపతులు , ఆయన కుమారుడు పొడమేకల ప్రదీప్ ప్రవళిక దంపతులు ఉభయ దాతల ఆధ్వర్యంలో అవార్డులో వినాయక చవితి ఉత్సవాలు, పూజలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రారెడ్డి, సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కంచి పరమేశ్వర్ రెడ్డి ,భారతీయ జనతా పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి, , 20వ వార్డు, ఐదో వార్డ్ కౌన్సిలర్లు సుర భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా, టిడిపి నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, రాఘవేంద్ర, రవి, గోగుల మాల్యాద్రి ,బత్తల చిన మాల కొండయ్య, దేవరాల మహేంద్ర, ప్రసాదం ధాత బైన బోయిన నాగేశ్వరరావు,ఆ పార్టీ నాయకులు నజీర్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న పెద్దలను కౌన్సిలర్ పెంచలయ్య ఘనంగా శాలువాలు కప్పి సన్మానించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు. గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉభయ దాతలు తెలిపారు.

## గత 27 ఏళ్ల నుంచి వినాయక చవితి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నాం





**నెల్లూరు,ఆగస్టు 28,(నవభూమి)::**వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక ఉత్సవ కమిటీ,జడ్పీ కాలనీ ఆధ్వర్యంలో ఆగస్టు 27,28,29 తేదీలలో మూడు రోజులపాటు వినాయక చవితి వేడుకలను వైభవంగా నిర్వహించారు.నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్డు జడ్పీ కాలనీలో మొదటిరోజు వినాయక విగ్రహం ఏర్పాటు చేసి.. ప్రత్యేక పూజలు నిర్వహించి.. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వినాయక ఉత్సవ కమిటీ,జడ్పీ కాలనీ సభ్యులు మాట్లాడుతూ గత 27 సంవత్సరాలు నుంచి నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్డు,జడ్పీ కాలనీలో వినాయక చవితి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు.వినాయక చవితి పండుగ సందర్భంగా ఆగస్టు 27,28,29 వ తేదీలలో మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు.మొదటిరోజు వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి.. ప్రత్యేక పూజ నిర్వహించి.. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదే రోజు ఉట్టి మహోత్సవాన్ని కూడా నిర్వహించామన్నారు.రెండవ రోజు ప్రత్యేక పూజలతో పాటు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.మూడో రోజు ప్రత్యేక వాహనంలో వినాయకుని స్వామిని ఏర్పాటు చేసి.. ప్రత్యేకంగా పూల అలంకరణ చేసి.. మేల తాళాలతో బాణా సంచాల కాలుస్తూ.. అత్యంత వైభవంగా ఊరేగింపు అనంతరం నిమర్జనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. వినాయకుని స్వామి నిమర్జనం కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని.. వినాయకుని స్వామికి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ వినాయక చవితి వేడుకల్లో సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ, జడ్పీ కాలనీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ

**నెల్లూరు,ఆగస్టు 28,(నవభూమి)::**తిరుమలకు విచ్చేసిన ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్ కు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఘనంగా స్వాగతం పలికారు.కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం సీపీ రాధాకృష్ణన్ తిరుమలకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనను కలిసిన మంత్రి నారాయణ సాదరంగా స్వాగతం పలికారు.ఈ క్రమంలో రాధా కృష్ణన్ తో మంత్రి నారాయణ,టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి సమావేశం అయ్యారు. రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను రాధాకృష్ణన్ కి మంత్రి నారాయణ వివరించారు.



### సెప్టెంబర్ 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పథకం కింద

# పెన్షన్ల పంపిణీకి అన్ని విధాలా సన్నద్ధం కావాలి



**అనంతపురం, ఆగస్టు 28 నవభూమి:** ఎన్టీఆర్ భరోసా పథకం కింద సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ల పంపిణీ చేసేందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి సంబంధించిన మరియు సివిల్ సప్లయిస్ సన్నద్ధతపై డిఆర్డీఏ పిడి శైలజ, ఎల్డిఎం, జడ్పి సిఈఓ, డిఎస్ఓ, ఆర్డీఓలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకు నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, ఏపిఎంలు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద సెప్టెంబర్ 1వ తేదీన తేదీన ఉదయం 7 గంటలకి పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం 30వ తేదీకల్లా బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రా చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి బ్యాంకర్లతో మానిటర్ చేసి ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారులకు నమస్కారం చేస్తూ మంచి మాటలతో గౌరవంగా పలకరించి ఆడియో వినిపించి పెన్షన్లను అందజేయాలన్నారు. పెన్షన్ల పంపిణీకి సన్నద్ధతపై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు శుక్రవారం మండల ప్రత్యేక అధికారులు, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ దుర్వినియోగం జరిగితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ ప్రతినెల రావడం జరుగుతుందని, అందులో నెగటివ్ ఫీడ్ బ్యాక్ రాకుండా జాగ్రత్తగా పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి పెన్షన్ల పంపిణీ చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. దీర్ఘకాలిక సెలవులో వెళ్లిపోయిన సచివాలయ ఉద్యోగులకు సంబంధించిన నివేదిక అందించాలన్నారు. సివిల్ సప్లయిస్ సంబంధించి అన్ని ఎఫ్.పి షాపులకు పెండింగ్ లేకుండా రేషన్ సరుకులను వెంటనే అందజేయాలన్నారు. 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను పూర్తి చేయాలన్నారు. ఒకటో తేదీన ఎఫ్.పి షాపుల ద్వారా రేషన్ పంపిణీ చేసేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

### కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడిన

# అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ కోఆర్డినేటర్ పరంధామయ్య
- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 53వ డివిజన్ ఇంచార్జ్ వెంగల్ రెడ్డి



**నెల్లూరు,ఆగస్టు 28,(నవభూమి)::**నిన్నటి రోజున కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి.. మా నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిపై మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలను 53వ డివిజన్ వైసిపి ఇంచార్జ్ వెంగల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. నెల్లూరు వెంకటేశ్వరపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 53వ డివిజన్ ఇంచార్జ్,డివిజన్ కోఆర్డినేటర్ వెంగల్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ కావ్య కృష్ణారెడ్డి ఒక ఎమ్మెల్యేగా ఉండి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని అవహేళన పరిచేలా మాట్లాడడం చూస్తుంటే... కావ్య కృష్ణారెడ్డి సంస్కారం ఏపాటిదో ప్రజలందరికీ అర్థమవుతుందన్నారు.ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను.. ఆయన వెనక్కు తీసుకొని.. బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కావ్య కృష్ణరెడ్డి కేవలం ఒక నియోజకవర్గానికి మాత్రమే ఎమ్మెల్యే అని, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మూడు ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయుల విభాగానికి శాసనమండలిసభ్యులుగా వ్యవహరిస్తున్నారన్న..విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని అన్నారు.రెడ్ క్రాస్ సంస్థకు చైర్మన్ గా కరోనా సమయంలో ఎంతోమందికి సేవలందించిన వ్యక్తి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అని,అలాంటి వ్యక్తిపై కావ్య కృష్ణారెడ్డి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. ఈ వ్యాఖ్యలు పట్ల ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు.కాంట్రాక్ట్ లలో ఎంతో అవినీతి చేసి.. ఈ స్థాయికి వచ్చారన్న విషయం ప్రజలందరికీ తెలుసని ఆరోపించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ కోఆర్డినేటర్ పరంధామయ్య మాట్లాడుతూ హుందాగా రాజకీయాలు చేయాలని,రాజకీయాల్లోకి వచ్చిన నాయకుడు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని,అలాంటి చంద్రశేఖర్ రెడ్డి పట్ల కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను.. యావత్ నెల్లూరు జిల్లా మొత్తం ఖండిస్తుందన్నారు.పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రెడ్ క్రాస్ లో చేసిన సేవలకు గాను,గవర్నర్ వద్ద నుంచి వారు గోల్డ్ మెడల్ అందుకొన్నారని,ఇది ఆయన సేవాగుణానికి నిదర్శనం అన్నారు.మగతనం అంటే ఒకరిపై ఇష్టం వచ్చినట్లు అవమానకరంగా వ్యాఖ్యలు చేయడం కాదని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిచి చరిత్ర సృష్టించిన పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అది.. అసలైన మగతనం అన్నారు.పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే కృష్ణారెడ్డికి లేదన్నారు.కావలి ఎమ్మెల్యేగా ఉంటున్న నువ్వు కావలిలో ఎవరిని అడుగుపెట్టనీయం అంటూ.. ఒక నియంతలా మాట్లాడడం.. నీ ఫ్యాక్షనిస్టు ఆలోచనకు నిదర్శనమన్నారు.ఒక ఎమ్మెల్యేగా ఉండి.. ఈరోజు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పై ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడిన భాష ఆయన సంస్కారాన్ని, ఆయన స్థాయిని ప్రజలకు తెలియజేయాలన్నారు. తాము కూడా ఇష్టం వచ్చినట్లు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గురించి వ్యాఖ్యలు చేయొచ్చు,కానీ తమ నాయకుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తమకు నేర్పిన సంస్కారం అడ్డుస్తుందన్న.. విషయాన్ని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గుర్తుపెట్టుకోవాలన్నారు.

### విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో,

# అభివృద్ధిలో ముందడుగు వేయాలి

- రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



**నెల్లూరు,ఆగస్టు 28,(నవభూమి)::**ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఉండాలని.. వారంతా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆకాంక్షించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా మంత్రి నారాయణ అయన సతీమణి రమాదేవి మనవళ్లు వేద్,ఇషాన్ తో కలిసి నెల్లూరు నగరంలోని పలు విగ్నేశ్వరుల మండపాలను దర్శించుకున్నారు.మంత్రి నారాయణ కుటుంబ సభ్యులకు వినాయక మండపాల నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు.విఘ్నేశ్వరుడు దర్శించుకొని అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. వినాయకుని దీవెనలను మంత్రి నారాయణ కుటుంబం తీసుకుంది.ముందుగా ములుముడి బస్టాండ్ సెంటర్లో శ్రీ గణేష్ మరాఠీ మిత్ర మండలి ఏర్పాటు చేసిన వినాయకుడి మండపాన్ని దర్శించుకున్నారు.అనంతరం శ్రీ రాజస్థానీ గణేష్ యువ మిత్ర మండలి ఏర్పాటు చేసిన మండపం, లస్సీ సెంటర్లోని శివాజీ మిత్రమండలి ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం ..ఓల్డ్ జెడ్పీ సెంటర్ ఝాన్సీ రాణి యువసేన ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం, పెద్ద పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని టిడిపి యూత్ ఏర్పాటుచేసిన విఘ్నేశ్వర విగ్రహాన్ని దర్శించుకున్నారు.అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు ప్రజలందరికీ సకలశుభాలు కలగాలని,అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు.విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు.సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందడుగు వేయాలని.. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మంత్రి కోరారు.... అనంతరం ప్రతి మండపం వద్ద మంత్రితో సెల్ఫీలు ఫోటోలు దిగేందుకు భక్తులు ఉత్సాహం చూపించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి,నగర అధ్యక్షుడు మామిడాల మధు,టిడిపి ముఖ్య నేతలు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పేద,మధ్యతరగతి ప్రజల ఆరోగ్యభద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది 'ఎన్డీఏ కూటమి ప్రభుత్వం' : మంత్రి రామనారాయణరెడ్డి



**నెల్లూరు,ఆగస్టు 28,(నవభూమి)::**పేద, మధ్యతరగతి ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తూ, వారికి అన్నివిధాల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.గురువారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 100మంది బాధిత కుటుంబ లబ్ధిదారులకు సుమారు రూ. 83.34 లక్షలు విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయా మండలాల కన్వీనర్లతో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారని చెప్పారు.ఎన్డీఏ ప్రభుత్వంలో ఏ ఒక్కరూ కూడా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే 175 నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు.తమ ప్రభుత్వ హయాంలో 2024 ఆగస్టు నుంచి ఇప్పటివరకు ఒక్క ఆత్మకూరు నియోజకవర్గంలో 381 కుటుంబాలకు 4.20 కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అందించి, ఆ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచినట్లు చెప్పారు.ఆత్మకూరులో వున్న 100పడకల ప్రభుత్వ ఆసుపత్రిని కూడా 250 పడకల ఆసుపత్రిగా స్థాయిని పెంచి పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అన్ని మండలాల్లో కూడా ప్రభుత్వ ఆసుపత్రులను అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. పేదలకు మంచి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు.రాష్ట్రంలో గ్రామ పంచాయతీ బలోపేతంపై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ప్రత్యేక దృష్టించారని మంత్రి ఆనం చెప్పారు. జిల్లాలోని 40 గ్రామపంచాయతీలకు నూతన భవనాలను డిప్యూటీ సీఎం మంజూరు చేసినట్లు చెప్పారు. ఒక్కొక్క గ్రామపంచాయతీ భవనానికి రూ. 32 లక్షల చొప్పున జిల్లాలో సొంత భవనాలు లేని గ్రామపంచాయతీలకు 12.80కోట్లు నిధులను డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మంజూరు చేయడం పట్ల మంత్రి ఆనం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి 50కోట్లను కూడా డిప్యూటీ సీఎం మంజూరు చేసినట్లు మంత్రి ఆనం చెప్పారు.

## కులమతాలకు అతీతంగా వినాయక చవితి వేడుకలు





**నెల్లూరు,ఆగస్టు 28,(నవభూమి)::** వినాయక చవితి పండుగ సందర్భంగా వాటర్ ట్యాంక్ సెంటర్ యూత్ (33 వ వార్డు)ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్డులో వాటర్ ట్యాంక్ సెంటర్ దగ్గర ఆగస్టు 27వ తేదీన వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి.. ప్రత్యేక పూజలు నిర్వహించి... భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వాటర్ ట్యాంక్ సెంటర్ యూత్ సభ్యులు సాదిక్ మాట్లాడుతూ వాటర్ ట్యాంక్ సెంటర్ యూత్ (33వ వార్డు) ఆధ్వర్యంలో గత 17 సంవత్సరాల నుంచి కుల మతాలకు అతీతంగా వినాయక చవితి వేడుకలను ఆగస్టు 27,28,29వ తేదీలలో మూడు రోజులపాటు వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు.వినాయక చవితి పండుగలో భాగంగా మొదటిరోజు వినాయక స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసి.. అదే రోజు సాయంత్రం ఉట్టి మహోత్సవాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.రెండవ రోజు సుమారు 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించామని, మూడవరోజు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి.. సాయంత్రం లడ్డు వేలంపాట వేయడం జరుగుతుందని.. అనంతరం ప్రత్యేక వాహనంలో వినాయక స్వామిని ఏర్పాటు చేసి.. ప్రత్యేకంగా పూల అలంకరణ చేసి.. బాణా సంచాల కాలుస్తూ.. మేలతాళాలతో అత్యంత వైభవంగా ఊరేగింపు నిర్వహించి.. నిమర్జనం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. చివరి రోజున లడ్డు వేలం పాటలో, వినాయకుని నిమజ్జనం ఊరేగింపులో వందలాది మంది భక్తులు పాల్గొని.. ఊరేగింపు,నిమజ్జనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముజ్జు,మనోజ్,హరీష్,ఆకాష్,ఖజా, క్రిటి,బాలాజీ,సుభాష్,సాజిద్, నయీమ్,వాటర్ ట్యాంక్ సెంటర్ యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశం శక్తివంతంగా ఎదగాలి

### ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్

### తిరుమల శ్రీవారి సేవలో ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్,మంత్రి నారాయణ



**నెల్లూరు,ఆగస్టు 28,(నవభూమి)::**ప్రపంచ దేశాలలో భారత్ శక్తివంతమైన దేశంగా ఎదగాలని తిరుమల శ్రీవారిని ప్రార్థించినట్లు ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్ తెలిపారు. తిరుమల శ్రీవారి నైవేద్య విరామ సమయంలో ఇండియా ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ తో పాటు..మంత్రి నారాయణ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బిఆర్ నాయుడు ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణను శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఆధ్యాత్మికత ఒక్కటే ఉన్నతమైన మానవ జీవన విధానమని, ఆధ్యాత్మికం వలన స్వీయ నియంత్రణ, క్రమశిక్షణ సిద్ధిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.స్వామి అనుగ్రహంతో దేశప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వెల్లడించారు.తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం తిరుపతిలోని కంచి మఠాన్ని సందర్శించారు.ఆయన వెంట మంత్రి నారాయణ, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఉన్నారు.కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామివారి అనుగ్రహం పొంది ఆశీస్సులను అందుకున్నారు.తిరుమల,తిరుపతి పర్యటన అనంతరం రేణిగుంట విమానాశ్రయం నుంచి మహారాష్ట్ర గవర్నర్ సీపీ.రాధాకృష్ణన్ తిరుగు ప్రయాణం అయ్యారు.ఆయనకు మంత్రి పి.నారాయణ,కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ వీడ్కోలు పలికారు. బొకేలు అందజేసి శాలువాతో సత్కరించారు. బీజేపీ నాయకులు, తుడా చైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి,టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఉన్నారు.

## కస్టమర్లకు మంచి సేవలు అందించాలి

**నెల్లూరు,ఆగస్టు 28,(నవభూమి)::**నెల్లూరు జిల్లా ప్రజల అభిరుచికి తగ్గట్లుగా ఇంటికి అవసరమైన ఇంటీరియర్స్ శ్రీవారి ఇంటీరియర్స్ థీమ్ పార్కులో అందుబాటులో ఉన్నాయని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు అన్నారు. గురువారం మినీ బైపాస్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీవారి ఇంటీరియర్స్ షోరూంను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపులో కలియదిరుగుతూ పరిశీలించారు.డిజైన్ల వివరాలు తెలుసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ నెల్లూరు ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని కోరారు. ఇంటి యజమానులు, ఆర్కిటెక్ట్‌లు మరియు డిజైనర్ల కోసం ఇక్కడ అన్ని రకాలు అందుబాటులో ఉన్నాయని, నెల్లూరులో ఇంత పెద్ద ఇంటీరియర్ షాప్ ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.ప్రజలకు సరసమైన ధరలకే వస్తువులు అందించాలని చెప్పారు.వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.



## కావ్య కృష్ణారెడ్డి నీతివంతుడని చెప్పుకోవడం..విడ్డూరంగా ఉంది




**నెల్లూరు,ఆగస్టు 28,(నవభూమి)::** అక్రమ మైనింగ్ చేస్తూ గ్రావెల్ ఇసుక, అమ్ముకుంటూ కోట్ల రూపాయలు గడిస్తున్న.. కావ్య కృష్ణారెడ్డి నీతివంతుడని చెప్పుకోవడం.. విడ్డూరంగా ఉందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ పేర్నెటి కోటీశ్వర రెడ్డి ఆరోపించారు.నెల్లూరు వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో వైసీపీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ పేర్నెటి కోటీశ్వర రెడ్డి పాత్రికేయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. మొన్నటి రోజున కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి.. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని వ్యక్తిగతంగా మాట్లాడటాన్ని వైఎస్ఆర్సిపి తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు.అధికార మదంతో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడిన మాటలను మహిళలు కూడా అసహ్యించుకుంటున్నారని అన్నారు.కావలిలో మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిపై అక్రమ కేసు నమోదు చేసి.. వైఎస్ఆర్సిపి క్యాడర్ వేదిస్తున్న తరుణంలో వైఎస్ఆర్సిపి క్యాడర్లో భరోసా నింపేందుకు అక్కడికొచ్చిన వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి,అలాగే వైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిపై వ్యక్తిగత దూషణలు చేసి అవహేళనగా మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు.కావ్య కృష్ణారెడ్డి గతంలో ఎంపీపీగా ఎలా గెలిచాడో.. ఆయన చరిత్ర ప్రజలందరికీ తెలుసని.. ఇంకా ఎంపీపీ .. స్థాయిలోనే కావ్య కృష్ణారెడ్డి రాజకీయాలు చేస్తున్నాడని దుయ్యబట్టారు.కావ్య కృష్ణారెడ్డికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సీటు ఇవ్వకుంటే టిడిపి వాళ్ల దగ్గరికి వెళ్లి వేలంలో ఎమ్మెల్యే టికెట్ కొనుక్కున్న విషయాన్ని మర్చిపోవద్దని అన్నారు.కావ్య కృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత.. టిడిపి నేత సుబ్బానాయుడిని,మోసం చేశాడని ఆరోపించారు.కావలిలో అడుగుపెడితే.. నా తడాఖా చూపిస్తా.. అని చెబుతున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి.. కావలి.. ఆయన జాగీరా.. అని ప్రశ్నించారు.ఇకనైనా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఇతరులపై అవహేళనగా మాట్లాడడం, చౌకబారు విమర్శలు చేయడం మానుకోవాలన్నారు.

## కరెంట్ షాక్ బాధితుడికి సలాం ఆర్థిక సహాయం



**సింగరాయకొండ,ఆగస్టు 28 (నవభూమి):** సింగరాయకొండలో దుర్గారావు అనే వ్యక్తి చీమకుర్తి దగ్గర కర్ర పని కోసం వెళ్లే నిమిత్తం ఒకరోజు వేకువజామున వెళ్లే క్రమంలో పొలాలలో పందులు రాకుండా అడ్డుగా వేసే కరెంటు షాక్ పొరపాటున తగలడం వలన శరీరంలో కొన్ని భాగాలకి తగిలి జీవచ్ఛముల మారిపోయాడు. చికిత్స నిమిత్తం మరియు కుటుంబ పోషణ నిమిత్తం తన ఆర్థిక పరిస్థితి బాగా లేక కందుకూరు ఐఎఫ్సి ఫౌండేషన్ వారిని సంప్రదించగా కందుకూరు పట్టణంలో మొబైల్ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న స్నేహశీలి,మృదుస్వభావి సలాం భాయ్ (స్టూడెంట్స్ మొబైల్ అధినేత) నేనున్నాను అంటూ ముందుకు వచ్చి దుర్గరావు కుటుంబానికి అండగా 5000/– ఆర్థిక సహాయం ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ కి అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు సలాం కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నారాయణలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



**నెల్లూరు,ఆగస్టు 28,(నవభూమి)::**నెల్లూరు నగరంలోని హరనాధపురం నందుగల నారాయణ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి,ఆయన కుమారుడు వేమిరెడ్డి వెంకట సుమంత్ రెడ్డి,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలని,స్వామివారి అనుగ్రహంతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అలాగే విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి విఘ్నాలు కలగకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వేమిరెడ్డి ఆకాంక్షించారు.అనంతరం అర్చక స్వాములు స్వామి వారి తీర్థప్రసాద వినియోగాలు అందించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఏటీఎం,డీన్,ప్రిన్సిపాల్,అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి ఆదేశాలతో మణికేశ్వరానికి బస్ సర్వీసు ప్రారంభం




**మణికేశ్వరం, ఆగస్టు 28 (నవభూమి):** అద్దంకి మండలం, మణికేశ్వరం గ్రామానికి ఏపీఎస్ఆర్టీసీ సదుపాయం లేక వృద్ధులు, విద్యార్థులు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన గ్రామ టీడీపీ నాయకులు కరిముల్లా మరియు కొంతమంది గ్రామస్తులు కలసి సమస్యను గత నెలలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఈ మేరకు గురువారం అధికారులు మణికేశ్వరం గ్రామానికి నూతన బస్సు సర్వీసును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మంత్రి ఫ్లెక్సీలు చేతపట్టి కృతజ్ఞతలు తెలిపారు,అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా, బడావలి, రూబేను,రవి, ఆదినారాయణ,కాలేషా, రఘుబాబు, సుధాకర్ , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడు విఘ్నాలను తొలగించి..సకల శుభాలు ప్రసాదించాలి

### వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి,పట్టాభిరామి రెడ్డి

**నెల్లూరు,ఆగస్టు 28,(నవభూమి)::**నెల్లూరు నగరంలోని స్థానిక 4వ డివిజన్ జాకీర్ హుస్సేన్ నగర్ న్యూ కాలనీ ప్రాంతంలో టిడిపి యువ నాయకులు కాకర్ల గోవర్ధన్ ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర మండపాలను రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి,నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి సందర్శించారు.అనంతరం పేదలకు వృద్ధులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ గణనాధుని దివ్య ఆశీస్సులు నగర ప్రజలందరిపై ఉండాలని,విఘ్నాలు తొలగి ప్రతి ఒక్కరి జీవితాలలో సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షించారు.విఘ్నాలను తొలగించే గణనాథుడు సకల శుభాలు ప్రసాదించాలని కోరారు. ఇలాంటి మహత్తర కార్యక్రమం చేపట్టిన కాకర్ల గోవర్ధన్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లెక్కిన్ రెడ్డి,ముడియాల నారాయణరెడ్డి,కృష్ణ,తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.





### రూ.23 లక్షల విలువైన 242.5 గ్రాముల

# బంగారు ఆభరణాల స్వాధీనం

- బస్సుల్లోని ప్రయాణీకులను టార్గెట్ చేసుకుని దోపిడీ, దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడి
- గురువారం విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్
- నలుగురు ముఠా సభ్యులను అరెస్టు చేసిన రాయదుర్గం రూరల్ సర్కిల్ పోలీసులు
- బ్యాగ్ లిఫ్టింగ్, దోపిడీలకు పాల్పడిన ముఠా పట్టివేత






**అనంతపురం ఆగస్టు 28 నవభూమి బ్యూరో:** 23 లక్షల విలువైన 242 . ఐదు గ్రాముల బంగారు అభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నలుగురు ముఠా సభ్యులను రాయదుర్గం రూరల్ సర్కిల్ పోలీసులు అరెస్టు చేశారు. గురువారం దొంగతనానికి పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేయడం తోపాటు వారు చేసిన నేరాల గురించి అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ అనంతపురం నగరంలోని పోలీసు కాన్ఫరెన్స్ కార్యాలయంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించి వివరాలను వెల్లడించారు.అరెస్టయిన నిందితుల వివరాలు 1) ఆర్. సుమతి, వయస్సు 46 సం.లు, కుప్పం టౌన్, చిత్తూరు జిల్లా.2) ఎస్. గీత, వయస్సు 37 సం.లు, కుప్పం పాత పేట, కుప్పం టౌన్, చిత్తూరు జిల్లా3) ఎస్. రంజిత., వయస్సు 33 సం.లు, కుప్పం టౌన్, చిత్తూరు జిల్లా4) ఎస్. బృంద., వయస్సు 27 సం.లు, కుప్పం టౌన్, చిత్తూర్ ముఠా నేపథ్యం :ప్రస్తుతం అరెస్టయిన నలుగురు అత్యంత సమీప బంధువులు... రక్త సంబంధీకులు. వీరిలో సుమతి ముఖ్యమై నిందితురాలు. వీరి ప్రధాన వృత్తి పూసలు, రోడ్ గోల్డ్ నగలు అమ్ముకోవడం. అయితే... ఈ వృత్తి వల్ల వచ్చే ఆదాయం కుటుంబ పోషణకు సరిపోకపోయేది కాదు. ఈనేపథ్యంలో ఎలాగైనా సులువుగా డబ్బు సంపాదించాలని భావించారు. వీరంతా ముఠాగా ఏర్పడి బస్సుల్లో ప్రయాణీకులను ఏమార్చి బ్యాగులను లిఫ్టింగులకు పాల్పడటం ఎంచుకున్నారు.జిల్లాలో ఈ ముఠా పాల్పడిన నేరాలు :కేసు 1: చోరీ (%జతీ చీశీ 116/2024 బ/o 303(2) దీచీ%)ఏడాది కిందట ఈ నలుగురు కనేకల్లుకు వచ్చారు. కనేకల్ బస్టాండ్‌లో ఓ మహిళ ను గమనించారు. ఆమె తన లగేజ్ బ్యాగ్‌లో బంగారు నగల పెట్టెను జాగ్రత్తగా దాచడాన్ని చూసి, అదే బస్సులో ప్రయాణించారు. బస్సు రద్దీగా ఉన్న సమయంలో, వారు చాకచక్యంగా ఆమె బ్యాగ్ జిప్ తెరిచి అందులోని 70 గ్రాముల బంగారు లాంగ్ చైన్ మరియు 50 గ్రాముల బంగారు నెక్లెస్‌ను దొంగలించారు. ఈ కేసులో స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ. 12 లక్షలు. కేసు 2: దోపిడీ (%జతీ చీశీ 75/2025 బ/o 308(5) తీ/ష 3(5) దీచీ) 23.08.2025 తేదీన...ఈ ముఠా కళ్యాణదుర్గం బస్టాండ్‌లో ఒంటరిగా ప్రయాణిస్తున్న ఓ మహిళను అనుసరించి, ఆమెతో పాటు బస్సు ఎక్కారు. బస్సు కనేకల్ క్రాస్‌కు చేరుకున్నప్పుడు, ఆమె దిగేందుకు ప్రయత్నించగా, వారు ఆమెను అడ్డుకుని బస్సు ముందుకు వెళ్లేలా చేశారు. నిర్మానుష్యమైన ప్రదేశంలో బస్సు దిగిన తర్వాత, నిందితురాలు బృంద కత్తి చూపించి బెదిరించింది. భయాందోళన చెందిన బాధితురాలు తన హ్యాండ్‌బ్యాగ్‌లో ఉన్న బంగారు ఆభరణాల పెట్టెను వారికి ఇచ్చింది. ఈ ఘటనలో 107.5 గ్రాముల బంగారు ఆభరణాలు (లాంగ్ చైన్, గాజులు, డాలర్ చైన్, ఉంగరం, కమ్మలు) దోచుకున్నారు. ఈ సొత్తు విలువ సుమారు రూ. 11 లక్షలు.అరెస్టు బస్సుల్లో ప్రయాణీకులను టార్గెట్ చేస్తూ బ్యాగ్ లిఫ్టింగులకు/దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో రాయదుర్గం రూరల్ సి.ఐ వెంకటరమణ, కనేకల్లు, బొమ్మనహాళ్ ఎస్సైలు నాగమధు, నబీరసూల్ మరియు పిఎస్ఐ నారాయణరెడ్డిల ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బృందంగా ఏర్పడ్డారు. రాయదుర్గం రూరల్ సి.ఐ కు రాబడిన పక్కా సమాచారంతో కనేకల్లు మండలం యర్రగుంట క్రాస్ వద్ద ఈ ముఠాను ప్రత్యేక పోలీసు బృందం అరెస్టు చేసింది.ప్రశంస : బస్సుల్లో ప్రయాణీకులను టార్గెట్ చేస్తూ బ్యాగ్ లిఫ్టింగ్ , దోపిడీలకు పాల్పడిన ముఠాను చాకచక్యంగా పట్టుకున్న రాయదుర్గం రూరల్ సి.ఐ వెంకటరమణ, కనేకల్లు బొమ్మనహాళ్ ఎస్సైలు నాగమధు, నబీరసూల్ మరియు పిఎస్ఐ నారాయణరెడ్డి లను పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రశంసించారు.బస్సుల్లో ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండండి ః జిల్లా ఎస్పీబస్సుల్లో ప్రయాణించేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ విజ్ఞప్తి చేశారు. సాటి ప్రయాణికుల్లా నమ్మిస్తూ ఏమరుపాటుగా ఉన్నప్పుడు విలువైన ఆభరణాలు, నగదు దోచుకునే ముఠాలు ఉన్నాయి. ప్రయాణంలో విలువైన ఆభరణాలు, నగదు తీసికెళ్లేటప్పుడు కుటుంబ సభ్యులెవర్నైనా తోడుగా వెంటబెట్టకెళ్లడం బాగుంటుందన్నారు. అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలి. మాటలు కలుపుతూ బ్యాగుల్లో దాచిన బంగారు, నగదు ఎత్తుకెళ్లే అవకాశముంటుంది. అనుమానితులు ఎవరైనా అగుపిస్తే వెంటనే డయల్ 100/112 లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



**అనంతపురం, ఆగస్టు 28 నవభూమి:** బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి బాల్య వివాహాల నివారణపై సమన్వయ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో ప్రతిరోజు ఒక అంశానికి సంబంధించి ప్రతి శాఖ నుంచి విజయగాధని నాలుగు లైన్లుగా పొందుపరిచి దానికి సంబంధించిన ఫోటోలను అప్లోడ్ చేసే విధంగా చూడాలని తెలిపారు. అధికారులు అందరూ కూడా ఐగాట్ యాప్ ను వినియోగించి అందులో బాల్య వివాహాలకి సంబంధించి శిక్షణలు ఏమైనా ఉంటే అందరూ షేర్ చేసుకోవాలని తెలిపారు. డిఆర్డిఏ మరియు మెప్మా ,లీడ్ బ్యాంక్ మేనేజర్ ద్వారా కిషోరి బాలికలకు ఎలాంటి పథకాలు ఉన్నాయో తెలియజేస్తూ ఏడు రోజులలో ఇందుకు సంబంధించిన నివేదిక ఇవ్వాలని, వాటిని జిల్లాలో అందరికీ ఉపయోగపడేలాగా వినియోగించాలని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ రెండు వారాలలోపు బాల్యవివాహాల నిషేధంపై వాల్ పెయింటింగ్స్ వేయడం పూర్తి చేసి నివేదిక అందించాలని జడ్పీ సీఈఓని ఆదేశించారు. పోలీస్ శాఖ వారి నుంచి బాల్య వివాహాలకు సంబంధించిన జిల్లాలో ఎన్ని బాల్యవివాహాలు జరిగాయి, ఎన్ని ఎఫ్ఐఆర్ నమోదు అయ్యాయి, ఎన్ని బైండోవర్లు జరిగాయి అన్న నివేదిక అందించాలని ఆదేశించారు. డిస్టిక్ రిజిస్టర్ ప్రతి నెల సమావేశానికి హాజరు తప్పనిసరిగా కావాలని, అలాగే వివాహాలు రిజిస్టర్ చేసేటప్పుడు ఆన్లైన్లో నమోదైన వివాహాల రిపోర్ట్ తీసుకొని మీటింగ్ అటెండ్ కావాలని తెలిపారు. రెడ్స్ ఎన్జీవో వారు ఒక వివాహాన్ని రిజిస్టర్ ఆఫీస్ లో రిజిస్టర్ చేయించాలని, ఒక వివాహాన్ని రిజిస్టర్ చేయించడానికి, అందుకు ఎలాంటి ఆధారాలు అవసరం అవుతున్నాయి అన్నది వచ్చే సమావేశంలో తెలపాలన్నారు. వచ్చే సమావేశంలో డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్ జువెనైల్ జస్టిస్ బోర్డు గురించి ప్రజెంటేషన్ ఇవ్వాలని సూచించారు.ఈ సందర్భంగా ముందుగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.నాగమణి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అభివృద్ధి సూచికను క్షుణ్ణంగా వివరించారు. ఐసిడిఎస్ శాఖ డిస్టిక్ మిషన్ వాత్సల్య %ఽ% మిషన్ శక్తి కోఆర్డినేటర్ డా.బి.ఎన్ శ్రీదేవి జిల్లాలో జరుగుతున్నటువంటి బాల్య వివాహాల నివారణ కార్యక్రమాల గురించి క్షుణ్ణంగా వివరించారు. జూన్ 26వ తేదీన జరిగిన సమావేశంలో ఏపి డిపార్ట్మెంట్ కు జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా చూడడానికి ఏమి బాధ్యతలు అప్పగించారు అన్నదానిపై సమీక్షించడం జరిగింది.ఈ సమావేశంలో సిడబ్ల్యూసి చైర్ పర్సన్ మేడా రామలక్ష్మి, జడ్పీ సీఈఓ శివశంకర్, డివిఈఓ వెంకట రమణ నాయక్, మెప్మా పిడి విశ్వజ్యోతి, డిపిఓ నాగరాజునాయుడు, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, రెడ్స్ ఎన్జీవో భానుజ, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి ఇన్చార్జి డిఎంహెచ్ఓ, డి.ఎస్.పి మహిళా పోలీస్ స్టేషన్, జిసిడిఓ, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, డిఆర్డిఏ అసిస్టెంట్ ఎడి, రిజిస్టర్ ఆఫీస్ నుంచి సీనియర్ అసిస్టెంట్, ఆర్డిటి ఎన్జీవో, జన శిక్షణ సంస్థ, కాజీలు, మరియు పాస్టర్లు, పురోహితులు, డిసిపియు చైల్డ్ హెల్ప్ లైన్ సభ్యులు పాల్గొన్నారు.

### తాగునీటి కుళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరించి..

# పన్నుల వసూళ్లను వేగవంతం చేయండి





సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం డి.ఈ.ఈ ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్లు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు,ఫిట్టర్లు పాల్గొన్నారు.

**నెల్లూరు,ఆగస్టు 28,(నవభూమి)::** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో తాగునీటి కుళాయి కనెక్షన్లను క్రమబద్ధీకరించి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కార్పొరేషన్ టిపిఆర్ఓ వాసు బాబు, ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషగిరిరావులు వార్డు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు.కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులతో వారాంతపు సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని గృహాలకు తాగునీటి కనెక్షన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పన్ను పరిధిలోకి రాకుండా అక్రమంగా వాడుతున్న కుళాయిలను గుర్తించి పన్నులు నమోదు చేయాలని సూచించారు. సచివాలయాల పరిధిలో అనధికార కుళాయి కనెక్షన్లను గుర్తించి వాటిని క్రమబద్ధీకరించడంలో అమెనిటీస్ కార్యదర్శులు బాధ్యత వహించాలని సూచించారు.సర్వేల ద్వారా గుర్తించిన అనధికార కనెక్షన్ల యజమానులకు నోటీసులు జారీ చేసి, వాటిని క్రమబద్ధీకరించి,పన్ను పరిధిలోకి తీసుకువచ్చి, పన్నుల వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.పన్నుల వసూళ్ల ప్రక్రియతో పాటు సచివాలయాల పరిధిలో తాగునీటి సరఫరా పైపులైన్ల లీకేజీ, మరమ్మతు అవసరమైన పైపులైన్ల వివరాలను వార్డు అమెనిటీస్ కార్యదర్శులు, ఫిట్టర్లు సంయుక్తంగా సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించారు.ఈ

## మానవత్వం చాటుకున్న కలెక్టర్ వెంకట మురళి



**పర్చూరు, ఆగస్టు 28 (నవభూమి):** చింతగుంటపాలెం గ్రామానికి చెందిన కంది అంజిరెడ్డికి గురువారం బాపట్లలో కలెక్టర్ వెంకట మురళి 40,000 విలువచేసే ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ను అందజేశారు. అంజిరెడ్డి గత ఐదు సంవత్సరాలుగా స్పైన్ టీబి వ్యాధితో నడవలేని స్థితిలో ఉన్నానని కలెక్టర్ వెంకట మురళి వద్ద వాపోయాడు. దీంతో తక్షణమే స్పందించిన కలెక్టర్ వెంకట మురళి ఆయనకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ను అందించారు. సందర్భంగా అంజిరెడ్డి కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆచారి వీధి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా వినాయక చవితి వేడుకలు



**నెల్లూరు,ఆగస్టు 27,(నవభూమి)::**వినాయక చవితి పండుగ సందర్భంగా ఆచారి వీధి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని ఆచారి వీధిలో తాత్కాలిక వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి.. పూల అలంకారంతో ప్రత్యేకంగా అలంకరించి.. ప్రత్యేక పూజలు నిర్వహించి.. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి చూసేందుకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి.. వినాయకుని ఆశీస్సులు అందుకుంటున్నారు.ఈ సందర్భంగా వేలూరు రఘు మాట్లాడుతూ ఆచారి వీధి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 43 సంవత్సరాల నుంచి నెల్లూరు నగరంలోని ఆచారి వీధిలో వినాయక చవితి వేడుకలను వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి.. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు.ఈ వినాయక చవితి వేడుకలు ఐదు రోజులపాటు వైభవంగా జరుగుతుందని.. మొదటిరోజు వినాయక విగ్రహం ఏర్పాటు చేశామన్నారు.రెండవ రోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని,మూడవరోజు అన్నదాన కార్యక్రమం జరుగుతుందని,నాలుగవ రోజు పూజా కార్యక్రమాలు,ఐదవ రోజు ప్రత్యేక వాహనంలో వినాయకునికి పూల అలంకరణ చేసి.. ప్రత్యేక విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేసి.. మేళా తాళాలతో,బాణ సంచాల కాలుస్తూ.. పెన్నానది వరకు వినాయకుడి నిమజ్జనం కార్యక్రమం వైభవంగా జరుగుతుందన్నారు.ఈ వినాయక చవితి వేడుకలో వందలాది భక్తులు పాల్గొని.. వినాయక చవితి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వేలూరు లలిత్,వేలూరు రఘు,వేలూరు రాధయ్య, కిరణ్, ఆచారి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలి

**దెందులూరు ఆగస్టు 28 నవభూమి :**దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఉదయం పలువురు కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి, పలు ఆహ్వాన పత్రికలు అందించారు.పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వాటిపై చర్చించి, వారి సమస్యలను పరిశీలించి, సత్వరమే వాటిని పరిష్కరించేలా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఇటీవల విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సూచించారు. భారీ వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తుండటం వల్ల శిధిలమైనటువంటి నిర్మాణాలు, బలహీనంగా ఉన్న గోడలు కూలె ప్రమాదం ఉన్నందువల్ల ప్రజలు వాటికి దూరంగా ఉండాల్సిన అవసరం ఉంటుందని ఈ విషయంలో సంబంధిత అధికారులు పర్యవేక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా మరోవైపు తమ్మిలేరు కూడా ఉధృతంగా ప్రవహిస్తున్నటువంటి నేపథ్యంలో తమ్మిలేరు పరివాహక ప్రాంతాల ప్రజలు లోతట్టు ప్రాంతాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా విద్యుత్ సరఫరాలో అవాంతరాలు ఏర్పడితే వాటిని ప్రమాద రహితంగా పరిష్కరించి తిరిగి సత్వరమే విద్యుత్ సరఫరాలను పునరుద్ధరించే లాగా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని , అంతేకాకుండా ప్రజలకు ఎటువంటి సమస్య ఎదురైన సత్వరమే పరిష్కరించేలా స్థానిక కూటమి నాయకులు, సంబంధిత సచివాలయాల సిబ్బంది, పంచాయతీ సిబ్బంది సహా అధికార యంత్రాంగం అంతా కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు కొనసాగించాలని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ సూచించారు.





# వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కోసిగిలో ప్రతిజ్ఞ దినం



**కోసిగి ఆగస్టు 27 (నవభూమి):**నేటి విద్యుత్ బారాలకు స్మార్ట్ మీటర్లకు సర్దుబాటు చార్జీలకు వ్యతిరేకంగా కోసిగి బస్టాండ్ నందు వామపక్ష పార్టీలు ప్రజా (సిపిఐ సిపిఎం) సంఘాలు ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ కోసిగి మండల కార్యదర్శి గోపాల్ అధ్యక్షత జరిగిన సభలో సిపిఎం కోసిగి మండల కార్యదర్శి రాముడు మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 28న విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా జరిగిన నిరసన కార్యక్రమంలో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జరిపిన బషీరాబాగ్ కాల్పుల్లో విష్ణువర్ధన్ రెడ్డి రామకృష్ణ బాలస్వామి అనే ముగ్గురు కార్యకర్తలు అమరులైనారు వారిని స్మరించుకుంటూ మీ త్యాగాలను వృధా కానివ్వబోమని మీరు చూపిన సమరశీల బాటలో రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్న మోదీ అదాని అనుకూల విద్యుత్ సంస్కరణలు పెంచిన విద్యుత్ చార్జీలు స్మార్ట్ మీటర్లు ఇతర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని ప్రతిజ్ఞ చేస్తున్నాము ఇప్పటికైనా ప్రభుత్వం రైతులు పేదల సమస్యలను యుద్ధ ప్రాతిపదికంగా పరిష్కరించాలని లేనిపక్షంలో అన్ని పార్టీలను కలుపుకుని మరో పోరాటం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు అదేవిధంగా రైతు సంఘం మండల కార్యదర్శి వీరేష్ మాట్లాడారు ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం నాయకులు తాయన్న ఓంకార స్వామి రామకోటి హనుమంతు ప్రకాష్ గోపాల్ ఈరన్న ఈరన్న మహాదేవ్ నాగన్న ఆటో యూనియన్ నాయకులు మురళి బి ఎల్లయ్య బి తాయన్న రవికుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సరైన సమయంలో పంచాయతీ చెలించవలసిన ఇంటి పన్నులు అన్ని పన్నులను చెల్లించండి



**దెందులూరు ఆగస్టు 28 నవభూమి :** భీమడోలు గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దే క్రమంలో గ్రామస్తులందరూ పంచాయతీకి చెల్లించవలసిన ఇంటి పన్నులతో పాటు అన్ని పనులను సక్రమంగా చెల్లించి సహకారం అందించాలని భీమడోలు గ్రామపంచాయతీ కార్యదర్శి కాకి వెంకటలక్ష్మి తనుజ అన్నారు. గురువారం భీమడోలు పంచాయతీ కార్యాలయంలో 2025–26 నూతన ఇంటి పన్ను కలెక్షనకు సంబంధించి స్వర్ణ పంచాయతీ ఆన్లైన్ పోర్టల్ లో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. వర్షాలు పడుతున్న క్రమంలో భీమడోలు గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలందరూ తప్పనిసరిగా ఇంటి చుట్టూ మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని వృద్ధులు చిన్నారులు ఇబ్బందులు పడకుండా తల్లిదండ్రులు పెద్దలు జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ పంచాయతీ అధికారి ఆదేశాలతో తుపాను కారణంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉన్నామని భీమడోలు పంచాయతీ కార్యదర్శి కాకి వెంకటలక్ష్మి తనుజ తెలిపారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి



**దెందులూరు ఆగస్టు 28 నవభూమి :** గతవారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను దెందులూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యులు డాక్టర్ సుందరి బాబు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కలపాల శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల అపరిశుభ్ర వాతావరణం, తాగునీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని, కాచి చల్లార్చి వడకట్టిన మంచినీరు తాగాలన్నారు. దోమలు, లార్వ వృద్ధి చెందకుండా నివాస గృహాల చుట్టూ నీరు నిల్వ లేకుండా చూడాలని, వాడేసిన టైర్లు, కొబ్బరి బోండాలు, సీసాలు, మట్టి పాత్రలు నివాస ప్రాంతాలకు దూరంగా పడేయాలని తెలిపారు. భోజనానికి ముందు, తర్వాత కూడా కాళ్ళు, చేతులు సబ్బుతో పరిశుభ్రంగా కడుక్కోవాలని, వేడివేడిగా ఉన్న ఆహార పదార్థాలు మాత్రమే భుజించాలని వారు సూచించారు. దోమకాటుకు గురికాకుండా దోమతెరలు వాడాలని, నీరు నిల్వ ఉన్నచోట బ్లీచింగ్ చల్లుకోవడంతో పాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలియజేశారు. జలుబు, దగ్గు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారిని సంప్రదించాలని కోరారు. వైరల్ ఫీవర్స్ వ్యాప్తి చెందకుండా డ్రైడే ఫ్రైడే, ఫీవర్ సర్వే, హెల్త్ ఎడ్యుకేషన్ సమర్థవంతంగా నిర్వహించాలని, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పై స్థానికులకు అవగాహన కల్పించాలని ఏఎన్ఎంలు, హెల్త్ సెక్రటరీలను సిబ్బందికి వారు సూచించారు.

# ప్రజా సేవకుడు డిపిఆర్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు



**దెందులూరు ఆగస్టు 28 నవభూమి :** ఆల్ ఇండియా డ్రైవర్లు, క్లీనర్లు కుటుంబ సభ్యులందరికీ జయహో రథసారథి ఏలూరు జిల్లా ఇన్చార్జి ఆల్ ఇండియా నేషనల్ సీనియర్ డ్రైవర్ డిపిఆర్ తరుపున వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. డ్రైవర్లు , క్లీనర్ లు వారి కుటుంబ సభ్యులందరూ కూడా చల్లగా ఉండాలని ఎక్కడికి వెళ్ళినా సుఖసంతోషాలతో జాగ్రత్తగా డ్రైవింగ్ చేసుకుని వెళ్లి వచ్చే విధంగా ఆ గణనాథుడు అన్ని విఘ్నాలను తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆ విగ్నేశ్వర స్వామిని ప్రజా సేవకుడు డి పి ఆర్ కోరారు. డ్రైవర్ల అందరూ వినాయక చవితిని సంతోషంగా చేసుకుని హ్యాపీగా సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా డీపీఆర్ కోరారు

# ఏలూరు చేపల మార్కెట్లో వినాయకుని దర్శించుకున్న సీనియర్ జర్నలిస్ట్ రఘు దంపతులు కుటుంబ సభ్యులు

**దెందులూరు ఆగస్టు 20 నవభూమి :** ఏ కార్యక్రమం చేసిన విజయవంతం అవ్వాలని చేసే తొలి పూజ గణనాథుడుదని కష్టాలు బాధలు సమస్యలు విఘ్నాలు తొలిగి అందరినీ చల్లగా చూడాలని ఆ విగ్నేశ్వర స్వామిని ఏలూరు సీనియర్ జర్నలిస్ట్ రఘు దంపతులు, కుటుంబ సభ్యులు కోరుకున్నారు. గురువారం ఏలూరు నగరంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గణనాధుని సీనియర్ జర్నలిస్ట్ రఘు దంపతులు వారి కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పేరుతోపాటు ఏలూరు నగరానికి చెందిన పలువురు ప్రముఖులు పెద్ద ఎత్తున వినాయక చవితి సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు



# మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఎవరికి వరిస్తుందో ?









**అనంతపురం ఆగస్టు 28 నవభూమి బ్యూరో:** అనంతపురం నగర మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి ఆశావాహుల సంఖ్య ఎక్కువైంది. రాష్ట్రంలో నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తుండడంతో ప్రతి నామినేటెడ్ పదవికి పదిమంది దాకా పోటీలో ఉన్నారు. అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి మాజీ కార్పొరేటర్ టిడిపి మహిళ సీనియర్ నాయకురాలు బల్లా పల్లవి, మాజీ మేయర్ మదమంచి స్వరూప, గుర్రం నారాయణ, సరి పూ టి రమణ, రాయల మురళి రేసులో ఉన్నారు. మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి వారి కుటుంబం గత 43 సంవత్సరాలు నుంచి టిడిపి పార్టీలో కొనసాగుతూ ఉన్నారు. 2019 నుంచి 2024 వరకు తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఐదు సంవత్సరాలపాటు బల్లాపల్లవి టిడిపి పార్టీని అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేసినట్లు తెలుస్తోంది. నిరంతరం పార్టీ బలోపేతం కోసం పనిచేసినట్లు తెలిసింది. గతంలో 2014 నుంచి 2019 వరకు ఆమె కార్పోరేటర్ గా పనిచేసింది. ఆమె డివిజన్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ బల్లా పల్లవి ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు. మాజీ మేయర్ మనమంచి స్వరూప విషయానికొస్తే ఆమె ఐదేళ్లపాటు మేయర్ గా పనిచేశారు. ప్రస్తుతం టిడిపి మహిళ విభాగం అధ్యక్షురాలుగా ఉన్నారు. ప్రస్తుతం ఆమె మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర స్థాయిలో పదవులు ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ కార్పొరేటర్ బల్లాపల్లవి జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలి పదవిని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి బల్లాపల్లవి కే ఖరారు అయినట్లు పలువురు టిడిపి శ్రేణులు చర్చించుకుంటున్నారు. ఐ వి ఆర్ ఎస్ కాల్స్ లో కూడా బల్లా పల్లవి పేరు వినిపించినట్లు తెలుస్తోంది. అలాగే మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి కోసం సరి పూటి రమణ కూడా ఆశిస్తున్నారు. ప్రస్తుతం సరి పూ టి రమణ అనంతపురం జిల్లా అధికార ప్రతినిధిగా ఉన్నారు. గతంలో ఐదు సంవత్సరాల పాటు కార్పొరేటర్ గా పని చేశారు. టిడిపి ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీ కోసం రమణ అహర్నిశలు కృషి చేస్తున్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన రాయల మురళి, గుర్రం నాగభూషణ లు కూడా మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని ఆశిస్తున్నారు. రాయల మురళి గతంలో కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్గా పనిచేశారు. గుర్రం నాగభూషణ రాష్ట్ర దారి నిర్వాహక కార్యదర్శిగా ఉన్నారు. ఇలా పలువురు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఆశిస్తున్నారు. రెండు మూడు రోజుల్లో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే పనిలో అధిష్టానం నిమగ్నం అయ్యారు. రెండు రోజుల్లో టిడిపి అధిష్టానం నామినేటెడ్ పదవులు భర్తీ చేయనుంది. ఎవరికి అవకాశం వస్తుందో వేచి చూడాల్సిందే

# దివ్యాంగుల పింఛన్లను వెంటనే పునరుద్ధరించాలి



**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 28:**దివ్యాంగుల పెన్షన్లను గౌరవించాలని చూడడం అన్యాయమని ఆత్మకూరు నియోజకవర్గంలో తొలగించిన అర్హులైన దివ్యాంగుల పించన్లను వెంటనే పునరుద్దరించాలని వైఎస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలతో నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఎంపీడీఓలకు వినతిపత్రాలు సమర్పించారు. ఆత్మకూరులో ఎంపీడీవో రఫీ ఖాన్ కు హాలో నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విధివంచితులైన దివ్యాంగుల పట్ల మానవతా దృక్పదంతో ఉండాల్సింది బదులు వారిని తీవ్రంగా వేధిస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు లక్ష దివ్యాంగుల పించన్లను తొలగించడం అత్యంత అన్యాయమని పేర్కొన్నారు. విధి వంచితులైన దివ్యాంగులు ప్రభుత్వం వారు ఇచ్చే పించను పైనే ఆధారపడి జీవిస్తున్నారని, ఈ పించను మీదే వారి బతుకు ఈడుస్తున్నారని, అలాంటి వారికి పించన్లు కత్తిరించడం దారుణమని అన్నారు. దివ్యాంగులు తమ రోజువారీ జీవనం కోసం పించన్లపైనే ఆధారపడుతున్నారు కాబట్టి ఈ పించన్ల తొలగింపు వల్ల వారు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.వైద్యం, ఆహారం, ఇతర ప్రాధమిక అవసరాలకు పించను నగదు ఇప్పటి వరకు ఆసరాగా నిలిచేది, ఇలాంటి వారి పించను తొలగించడంతో వారు డబ్బులకు ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడుతుందని, దివ్యాంగులు ఇప్పటికే సమాజంలో అనేక సవాళ్లను, అవమానాలను ఎదుర్కొంటూ వాటిని అధిగమిస్తూ జీవనం సాగిస్తున్నారని, పించను తొలగింపు వారి జీవన ప్రమాణాలను మరింత దిగజార్చి సామాజిక అసమానతను పెంచుతోందన్నారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో దివ్యాంగుల కోరిక మేరక ఒక నిర్ణీత షెడ్యూల్ ప్రకారం సదరం క్యాంపులు పెట్టి వైద్యులతో అన్ని పరిశీలినలు చేయించి పించన్లు ఏర్పాటు చేశారు. పించన్ల తొలగింపునకు సంబంధించి సరైన కారణాలు, సమాచారం దివ్యాంగులకు అందించలేదు. 80 శాతానికి పైగా వైకల్యం కళ్ల ముందు కనిపిస్తున్నా సరే పించను కట్ చేయడం తీవ్ర విచారకరమని, తొలగించిన దివ్యాంగుల పించన్లను తక్షణమే పునరుద్దరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాలన్నారు. అర్హులైన ఏ ఒక్క లబ్దిదారుకూ అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

## స్మార్ట్ మీటర్లు రద్దు చేసేంతవరకు

# పోరాటం కొనసాగించాలి




**బాపట్ల – నవభూమి :** విద్యుత్ ఛార్జీల వ్యతిరేక పోరాటంలో 2000 సంవత్సరంలో హైదరాబాదులో బషీర్ బాగ్ వద్ద అమరులై రామకృష్ణ విష్ణువర్ధన్ రెడ్డి బాలస్వామిలస్ఫూర్తితో స్మార్ట్ మీటర్లు రద్దు చేసేంతవరకు పోరాటం కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ అన్నారు.గురువారం వామపక్ష పార్టీలు ఇతర ప్రజా సంఘాల నాయకులతో కలిసి బాపట్ల పాత బస్టాండ్ సెంటర్లో స్మార్ట్ మీటర్లు రద్దు అయ్యే వరకు పోరాటం ఆగదని ప్రతిజ్ఞ చేశారు.సింగరకొండ మాట్లాడుతూ నాటి విద్యుత్ రేట్లు పెంపుకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటంలో హైదరాబాద్ బషీర్ బాగ్లో వేలాదిమంది కదం తొక్కి ప్రభుత్వాన్ని ఎదుర్కొన్నారన్నారు.నాడు జరిగిన కాల్పుల్లో రామకృష్ణ,బాలస్వామి,విష్ణువర్ధన్ రెడ్డి ముగ్గురు పోలీసుల తుపాకి కాల్పులకు బలయ్యారన్నారు.ఆ ఉద్యమ ఫలితంగా సుమారు రెండు దశాబ్దాల పాటు విద్యుత్ చార్జీలు పెరగకుండా ఆగాయన్నారు.నేడు స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలకు పాలకులు సిద్ధమయ్యారన్నారు.ఈ విద్యుత్ ఛార్జీల నిలువు దోపిడీని అరికట్టడానికి ప్రజల్ని పెద్ద సంఖ్యలో కదిలించాలని అందుకు వామపక్ష పార్టీలు ఇతర ప్రజా సంఘాలను కలుపుకొని ఈ ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామన్నారు.అందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు కలిసి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.వీటికి సెల్ ఫోన్ రీఛార్జ్ తరహాలో ముందుగానే డబ్బులు చెల్లించి రీఛార్జి చేసు కోవడంతోపాటు ఒక్కో మీటర్కు రూ.30,000 ఖర్చుపెట్టి మీటర్ల బిగించిన అనంతరం ఆ సొమ్ము మన వద్దే వాయిదాల పద్ధతిలో వసూలు చేస్తారన్నారు.అదానికి రూ.వేల కోట్లు సంపాదించి పెట్టడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమయ్యాయి అన్నారు. అందువల్ల ప్రమాదకరమైన ఈ స్మార్ట్ మీటర్ల రద్దు చేసేంతవరకు విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో పోరాటం కొనసాగించాలని సింగరకొండ కోరారు. 2000 సంవత్సరంలో విద్యుత్ ఛార్జీలు పెంచరాదంటూ హైదరాబాదులో ప్రదర్శన నిర్వహిస్తున్న ప్రజలపై బషీర్బాగ్ వద్ద బాష్పవాయువు వదలి,రసాయన నీరు వెదజల్లి తుపాకీ గూళ్ళ వర్షం కురిపించి ముగ్గురిని బలి కొన్నారని వందలాది మంది లాఠీ దెబ్బలకు గురైనారని అయినా జనం దీక్షతో ఆందోళన చేశారని సింగరకొండ అన్నారు.ఆగస్టు 28 ఆ ఘటన జరిగిందని అందువల్ల ఆస్ఫూర్తితో అమరవీరుల సాక్షిగా పోరాటం కొనసాగిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ ప్రమాణం చేయించారు.కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గంగయ్య,సిపిఎం జిల్లా నాయకులు మజుందార్,కొండయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి,బీఎస్పీ నాయకులు రాజారావు,సమాజ్వాది పార్టీ నాయకులు శ్రీనివాసరావు,సిపిఎం నాయకులు శరత్, కోటేశ్వరరావు,నాగేశ్వరరావు,భాస్కర్ రావు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1న ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభం





**మాడుగుల ఆగస్టు 29 నవభూమి:** నియోజక వర్గ కేంద్రం మాడుగుల లో ప్రభుత్వ ఆసుపత్రి సెప్టెంబర్ 1 వ తేదీన ప్రారంభించనున్నట్లు నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి గురువారం తెలిపారు.గురువారం ఆయన ప్రభుత్వ ఆసుపత్రి ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1 వ తేదీన 5 కోట్ల 29 లక్షలతో నూతనంగా నిర్మితమైన ప్రభుత్వ ఆసుపత్రి ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ , అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ పాల్గొని ప్రభుత్వ ఆసుపత్రి నీ ప్రారంభిస్తున్నామని ఆయన అన్నారు.అలాగే అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు కోటి పది లక్షలతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పల రాజు , తహసిల్దార్ కె.రమాదేవి , ఎంపిడిఓ కొంకి అప్పారావు , పంచాయితీ కార్యదర్శి ఆర్.నాయుడు , పెద్దేరు జలాశయ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు , ఆసుపత్రి కమిటీ ప్రతినిధులు లెక్కల కాశిబాబు , మండల ఛాయారాం , మండల టీడీపీ అయక్షులు నందారపు సన్యాసి నాయుడు , మండల కార్యదర్శి పుప్పాల రమేష్ , మాడుగుల టీడీపీ పట్టణ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీ నారాయణ , కార్యదర్శి బాబు , కింతలి పిఎసిఎస్ అధ్యక్షులు ఉండూరు దేముడు , మాడుగుల పిఎసిఎస్ అధ్యక్షులు కొట్నాల త్రినాథ్ రావు , బీజేపీ నాయకులు మండల వాసు , ఆసుపత్రి వైద్య సిబ్బంది , కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో సినీ నటుడు సుమన్ జన్మదిన వేడుకలు




**దెందులూరు ఆగస్టు 28 నవభూమి :** ప్రముఖ సినీ హీరో సినీ నటుడు సుమన్ జన్మదిన వేడుకలు గౌడ సంఘం ఏపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ చలమోలు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. గురువారం వైజాగ్ లోని" ఏ "అశోక్ హెూటల్లో గౌడ్ సంఘం నాయకులతో కలిసి చలమోలు అశోక్ గౌడ్ ప్రముఖ సినీ హీరో, బీసీల ముద్దుబిడ్డ సుమన్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం పలువురు గౌడ కులస్తులు పాల్గొన్నారు

# గాయత్రి కేఫ్ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల – నవభూమి :** బాపట్ల నియోజకవర్గం కార్ల పాలెం హైవే రోడ్డులో గాయత్రి పెట్రో పవర్ ప్రక్కన గాయత్రి కేఫ్ ను గురువారం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మందపాటి ఆంధ్రయ, పల్లం సరోజిని, కూచిపూడి ఝాన్సీ రాణి, గోపి తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా పుల్లలచెరువు సొసైటీ చైర్మన్ ప్రమాణస్వీకార మహెూత్సవం



**పుల్లలచెరువు** పుల్లలచెరువు మండలం చాపలమడుగు గ్రామంలో పుల్లలచెరువు సొసైటీ చైర్మన్ నియమితులైన పాతకోటి రామిరెడ్డి . మెంబర్లు నారు వెంకట రామిరెడ్డి , పసుపులేటి పెద్ద కొండలు ప్రమాణస్వీకార మహెూత్సవంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. నూతన కమిటీతో అధికారుల సమక్షంలో ఎరిక్షన్ బాబు ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీగా పాల్గొన్నారు.

# వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన అందరికీ ప్రవాస నేతలు

**అనంతపురం ఆగస్టు 28 నవభూమి :**మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి పార్టీ క్యాంపు కార్యాలయంలో పలువురు ప్రవాసాంధ్ర నేతలు కలిశారు.వివిధ దేశాల నుండి వచ్చిన ప్రవాస నేతలను పార్టీ ఎన్నారై కో–ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ప్రత్యేకంగా పరిచయం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం తమ కృషిని కొనసాగిస్తామని, జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా చూడడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వైఎస్సార్సీపీ కార్యకలాపాలను మరింత వేగవంతం చేస్తామని వారు హామీ ఇచ్చారు.జగనన్నను కలిసే అవకాశం కల్పించినందుకు, సమన్వయం చేసినందుకు ఆలూరు సాంబశివారెడ్డికి ప్రవాస నేతలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా నుండి అమర్ రెడ్డి (సిడ్నీ కన్వీనర్), రాజశేఖర్ రెడ్డి (అడిలైడ్), బాలాజీ (మెల్బోర్న్), అమెరికా నుండి మొఘల్ అఫ్జల్ (చికాగో), మనోజ్ జక్కపు (డల్లాస్), దినకర్ ముద్దలూరు (అట్లాంటా), ఉదయ్ శంకర్ (కనెక్టికట్), యుకె నుండి రవీంద్ర రెడ్డి, వెంకట సుబ్బయ్య, నారాయణ రెడ్డి, రబ్బానీ, సంతోష్ కుమార్ రెడ్డి, గల్ఫ్ కన్వీనర్ ఎలియాస్, కతార్ నుండి నెతాల జయరాజు, హేమంత్ గణేశ్, దుబాయ్ నుండి పవన్ కుమార్ నందిగం, కువైట్ నుండి షేక్ గఫార్, దక్షిణాఫ్రికా నుండి సుబ్బా రెడ్డి, డాక్టర్ రఘు రెడ్డి పాల్గొన్నారు.



